# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

గురువారం 4 జనవరి 2024 : పేజీలు 14


## మాట తప్పని ప్రజా నాయకుడు సీఎం జగనన్న :ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అవ్వతాతలకు ఎక్కడా లేనివిధంగా 3000 రూపాయలు మాట తప్పకుండా ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రజానాయకుడు సీఎం జగనన్న అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయం నందు వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ, వివిధ రకాల పెంక్షన్స్ 2750 రూపాయల నుండి 3000 రూపాయలకు పెంచి అవ్వా తాతల ముఖము లో చిరునవ్వు కు కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. నవరత్నాల లో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక క్రింద వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేతలకు, కల్లు గీత కార్మికులకు ఇచ్చే పెన్షన్ ను 2750 రూపాయల నుండి 3000 రూపాయలు పెంచి వారికి అందించిన ఘనత మన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో, మునిసిపల్ పరిధిలో ఒక పండుగ వాతావరణం లో నిర్వహించాలని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ మిగతా 2లో

## స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**గ్రామ స్థాయిలోని సమస్యలను ,మండల స్థాయిలోనే అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు.బుధవారం దువ్వూరు ఎంపిడివో కార్యాలయం ఆవరణం నందు మండల స్థాయి “జగనన్నకు చెబుదాం” స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించగా.. కార్యక్రమానికి గౌరవ అతిధులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గ్రామ స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో “జగనన్నకు చెబుదాం” స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందన్నాను.ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం “జగనన్నకు చెబుదాం” కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే జిల్లా అధికారులు ఒక్కొక్కరు ఒక సచివాలయానికి వెళ్లి సచివాలయంలోని అర్జీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేరువ కృష్ణయ్య, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మండల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రేపటిలోగా అంగన్వాడీలు సమ్మె విరమించాలి

### - అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు ప్రభుత్వం విజ్ఞప్తి

### - లేకుంటే చర్యలు తప్పవు : కలెక్టర్ గీరీషా పీ ఎస్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు 11 డిమాండ్లతో 12.12.2023 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్య కార్యదర్శి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆర్థికశాఖ వివిధస్థాయిలలో ప్రభుత్వం అనేక దఫాలుగా చర్చలు చేసిన తరువాత, ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించింది, తదనుగుణంగా ప్రభుత్వం జారీ చేసింది. అందరికీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పెండింగ్‌లోఉన్న అద్దెలు, కూరగాయల పోపు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు మరియు నిర్వహణ ఛార్జీలు విడుదల చెయ్యడం జరిగింది.అంగన్‌వాడీ హెల్పర్‌ను అంగన్‌వాడీ వర్కర్‌గా పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ 20.12.2023 తేదీన జి.ఓ. ఎం.ఎస్.నెం.44 జారీ చేయబడింది. అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు ఒకసారి అంగన్‌వాడీ హెల్పర్‌లకు ద్వైమాసిక క్లెయిమ్ చేయడానికి మెమో జారీ చేయబడింది. ఈ ఆదేశాలు జారీచేసిన తేదీ నుంచి అమలు లోకి వస్తాయి.అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్‌ల కొనసాగింపుకు గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా నిర్ణయించి, సేవా ముగింపు ప్రయోజనం రూ.1,00,000/- మరియు రూ.40,000 అందించడానికి జి.ఓ.ఎం.ఎస్.నెం. 47, తేదీ 20.12.2023 జారీ చేయబడింది. అంతేకాకుండా 2019 నుండి అంగన్వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500/-లకు, మినీ అంగన్వాడీ జీతాలను రూ. 7,000/-కు, అంగన్వాడీ హెల్పర్ల జీతాలను రూ. 7,000/-కు పెంచింది. 2013 నుంచి అంగన్వాడీల కార్యకర్తలకు, సూపర్వైజర్లుగా ప్రమోషన్ల ఇవ్వలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేడ్-2 సూపర్ వైజర్ పోస్టుల ను భర్తీ చేయడం జరిగింది.ఇదే సందర్భం లో ఈ సూపర్వైజర్ పోస్టులకు పరీక్షలు రాసేవారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారికి అనుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఎక్కువ మంది పోటీపడే అవకాశాన్ని కల్పించడం జరిగింది.అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను అర్హులుగా గుర్తించి వారికి డిబీటి ద్వారా రూ.1,313 కోట్లు అందించడం జరిగింది. నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మిగతా 2లో

## మాట తప్పని మా నాయకుడు వైయస్ జగన్

వివరాలు 3లో





## వైసీపీని నమ్మకండి

## పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

వివరాలు 4లో



సూర్య
www.suryaa.com
గురువారం
4 జనవరి 2024

## నాదెండ్ల మనోహర్‌తో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్ భేటీ



**రాజంపేట ప్రతినిధి మేజర్ :** మంగళగిరి జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం లో పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముకరమ్ చాన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..కడప ఉమ్మడి జిల్లా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై రాజంపేట పార్లమెంటుపై పట్టు సాధించే విధంగా రాబోయే ఎన్నికల దృష్ట్యా కొన్ని విషయాలు చర్చించడం జరిగింది ఈ సందర్భంగా ముక్రం చాన్ సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు విషయం ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళాము అన్నారు ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి గా త్వరలో అధికారికం గా ప్రకటిస్తాము అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు అబ్బి గారి గోపాల్ జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా ముస్లిం నాయకులు సయ్యద్ మస్తాన్ పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలమ్మను కలిసిన అన్నమయ్య కాంగ్రెస్ నేతలు



**రాయచోటి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల బుధవారం ఇడుపులపాయకు విచ్చేసిన సందర్భంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజంపేట పార్లమెంటరీ నేత సింగం రామకృష్ణారెడ్డి, మదనపల్లి కన్వీనర్ లీల శ్రీనివాస్, తంబాలపల్లి కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, బాలమంచి కాంగ్రెస్ అధ్యక్షులు పృధ్వి, అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ,మదనపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పం అందించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా షర్మిలా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి అందరూ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## భద్రతే ప్రామాణికంగా పనిచేయాలి

**-మెకానికల్ డైరెక్టర్ సుధీర్ గణపతి బై శారే**



**వేముల మేజర్ న్యూస్:** భద్రతే పమాణికంగా యుసిఐఎల్ కార్మికులు పనిచేయాలని మెకానికల్ డైరెక్టర్ సుదీర్ఘణపతి బైశారే పేర్కొన్నారు. బుధవారం యూసిఐఎల్ అండర్ గ్రౌండ్ మైన్ పరిసర ప్రాంతాలను మెకానికల్ సుధీర్ గణపతి బైశారే సందర్శించి కార్మికులు పాటిస్తున్నటువంటి భద్రత ప్రమాణాలను పరిశీలిస్తూ పలు సంబంధిత అధికారులకు, ఆపరేటర్ లకు మరియు వర్కర్స్ కు భద్రత గురించీ తగినటువంటి సలహాలు సూచనలు అందిస్తూ, కార్మికుల భద్రత ప్రమాణాలు గురించి ఎప్పటికప్పుడు యూసిఐఎల్ మేనేజ్మెంట్ అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూనే వాటిని పాటించేందుకు కార్మికులను మరింత ప్రోత్సహించాలని తెలియజేస్తూనే మైన్స్ లో జరుగుతున్న పనితీరునుచూసి మైన్ మేనేజర్ శేఖరాం బాబుని మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, గౌతమ్, వాసుదేవ రెడ్డి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యు సి ఐ ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళా అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి పూలే

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మహిళ అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలేనని ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 193 జయంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్టమొదటిగా మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసి మహిళలందరూ చదువుకోవాలన్నదే ఆమె ఆశయం మహిళలు చదువుకొని సామాజిక రాజకీయ రంగాలలో రాణించాలన్నదే ఆమె కోరిక మహిళలు సామాజిక రాజకీయంగా ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబ బాగుంటుందని భావించే వారిని ఆమె అన్నారు. మహిళలు తలుచుకుంటే దేనిని అయినా సాధిస్తారు అన్న ప్రతి మహిళ వంటింటికే పరిమిత కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు లక్ష్మీదేవి, అరుణకుమారి, రెడ్డి చైతన్య, అచ్చుమ్మ, ప్యారి, రజియా, సుబ్బమ్మ, ఫరీదా లక్ష్మి అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కలసపాడు మండలంలోని పిడుగుపల్లె గ్రామంలో టిడిపి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి ఇటీవల ఆరోగ్య పరిస్థితులు సరిగా లేనందున ఆయనను పరామర్శించేందుకు బుధవారం టిడిపి నాయకుడు కర్నాటి వెంకటరెడ్డి ,మహిళా నాయకురాలు బద్వేలు మాజీ జడ్పిటిసి బీరం శిరీషా తో కలసి ప్రముఖ వైద్యులు గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పలు మండలాల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచి సుబ్బారెడ్డిని పరామర్శించిన వారిలో ఉన్నారు. బద్వేలు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి గా ఎవరిని ఎన్నుకుంటారో అనే మీ మాంసలో ప్రజలు పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారని, ఇంతవరకు అధిష్టానం నుండి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు అందకపోవడంతో గతంలో పోటీ చేసి అపజయం పాలై ఆర్థికంగా నష్టపోయి నప్పటికి పార్టీ వెన్నంటి ఉంటున్న ముఖ్య నేతలు కార్యకర్తలలో ఉన్న అభిప్రాయాలను పక్కనపెట్టి కొందరి మాట మాత్రమే పట్టించుకుంటూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో పది సంవత్సరాలపాటు పార్టీ నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందకపోవడంతో కార్యకర్తలు నిస్తేజంగా ఉంటూ పార్టీలో ప్రాధాన్యత లేకుండా నామ మాత్రంగా నాయకులను కార్యకర్తలను పలకరిస్తున్నారన్న అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ఉంది. ఇన్ని విషయాలలో స్పష్టత లేకుండా పార్టీలో ఉండాలా లేక రాజకీయాల నుండి దూరంగా ఉండాలా అనే అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల్లో ఉందని పలువురు విశ్లేషకులు పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాజుపాలెం బాల్రెడ్డి నరసాపురం వెంకటరెడ్డి పోరుమామిళ్ల చెరుకూరి రవి ప్రహల్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని ప్రజా నాయకుడు సీఎం జగనన్న

**(మొదటి పేజీ తరువాయి)**8 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల మందికి పెంక్షన్లు, నూతన సంవత్సర కానుకగా మరో 1,17,161 పెక్షన్స్ ను అందజేసి ఇందుకోసం 1968 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి భారతదేశ చరిత్ర లోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా నూతన అధ్యాయానికి తెర తీశారన్నారు. గడిచిన 55 నెలల కాలము లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వైఎస్సార్ పెక్షన్ కానుక క్రింద వివిధ రకాల పెక్షన్లకు సుమారు 83,526 కోట్ల రూపాయలు ఏటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ది దారులకు అందించిదన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హాయమం లో కేవలం 39 లక్షల మంది కి మాత్రమే పెంక్షన్లు అందజేశారన్నారు. అ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కమిషనర్ రమణయ్య. వైసీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, కో ఆప్షన్ నెంబర్లు వైసిపి కౌన్సిలర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు అవ్వ తాతలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి లోగా అంగన్వాడిలు సమ్మె విరమించాలి

**(మొదటి పేజీ తరువాయి)**అమలు చేసిన జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ తదితర పథకాలను వారికి వర్తింప చేస్తోంది. ఈ ఏడాది నుంచి అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత భీమాను కూడా వర్తింపు చేస్తోంది. ప్రమాద బీమాగా రూ. 2 లక్షల వరకూ చెల్లించడం జరుగుతోంది.గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు గతంలో మాదిరిగా వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా టేక్ హెూమ్ రేషన్ పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.ఇప్పటికే ప్రభుత్వం చాలా డిమాండ్లను పరిష్కరించిందని గుర్తుంచుకోవలసినదిగా అభ్యార్థిస్తున్నాము. అలాగే ఈ సమ్మె వల్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులను పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకోవలని మనవి చేస్తున్నాం. గర్భివతులు మరియు పిల్లల ఆరోగ్య మరియు పోషణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాము మరియు జనవరి 5, 2024 లోగ విదులకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము. ఒకవేళ సమ్మె విరమింప చెయ్యని యెడల ప్రభుత్వ నియమ నిబంధనల అనుసరించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేయటమైనది.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పీలేరు మేజర్ న్యూస్:** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పీలేరు టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ మాత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జయంతి కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూమహిళల హక్కుల కోసం తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా, మహిళలు చదువుకోవడం ద్వారానే సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారిత సాధిస్తారని, వారి హక్కులను స్వేచ్ఛాయుత వాతావరణంలో పొందడానికి కావలసిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని ప్రతి యేటా వారిని స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ పీలేరు మండల ఇంచార్జ్ చరణ్ కుమార్, ఎంఎస్ఎఫ్ యశస్విని, ఎంఎంఎస్ నాయకురాలు నిర్మల, మల్లేశ్వరి, రెడ్డమ్మ, మాధవి, పార్వతి, రెడ్డమ్మ, సరోజ, నందిని, ఎల్లమ్మ, బీసీ యువ నాయకులు సునీల్, రమేష్, లోహిత్, గుర్రప్ప తదిత రులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి**

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తోందని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బి.కొత్తకోట మండలంలోని గోళ్లపల్లి, తుమ్మనంగుట్ట గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర, ఆర్బీకే చైర్మన్ అనిత సంజీవరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్, సర్పంచ్ రుక్మిణి అమర్నాథ్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ముద్దాయి అరెస్ట్ ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా అటవీ అధికారి పి వివేక్ ఐయఫ్‌యస్ ముందస్తు సమాచారం మేరకు సానిపాయ రేంజ్ ఆఫీసర్ కే పిరయ్య ఆదేశాల మేరకు సానిపాయి రేంజి, రాయవరం సెక్షన్, ముడంపాడు బీట్ ముడంపాడు స్లోపు రిజర్వ్ ఫారెస్ట్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం రాత్రి 11 గంటలకు అక్రమ రవాణా కు సిద్దంగా ఉంచిన 97 కేజిలు గల ఆరు ఎర్రచందనం దుంగలు జిజెఓ హెచ్ స్ 9361 నెంబర్ కలిగిన కారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన మనీకంధన్ తండ్రి శంకర్ అనే ముద్దాయి ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టుబడిన దుంగల విలువ 45,314 రూపాయలు అని పట్టుబడ్డ ఆరు ఎర్రచందనం దుంగలను పట్టుబడ్డ కారును సీజ్‌చేసి కేసు నమోదు చేసి ముద్దాయి ని రిమాండ్ కు తరలించామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ రమేష్ బాబు తెలిపారు. ఈ తనికీ లలో ఎస్ రమేష్ బాబు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాయవరం సెక్షన్. ఏ అంజనా స్వాతి, ఎఫ్బి ఓ ముడింపాడు బీట్ బి లక్ష్మీ ప్రసన్న ఎఫ్బి ఓ సుండుపల్లి బీట్ లీల హరి ఎఫ్ బి ఓ శానిబాయి బీట్ ఎం నాగార్జున ప్రొటెక్షన్ వాచర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లె పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఉదయం అంగనవాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి సీఐటీయూ నేతృత్వంలో వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి తాలూకా పోలీసు స్టేషన్కు తరలించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంవద్ద శాంతియుతంగా ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే.. పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు.

# మైనర్ విద్యార్థిని అదృశ్యం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లెలో మైనర్ విద్యార్థిని అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. టూ టౌన్ ఎస్ఐ వెంకటసుబ్బయ్య వివరాల మేరకు.. పట్టణంలోని మంజునాథ కాలనీకి చెందిన 16 ఏళ్ల మైనర్ యువతి ఓ ప్రయివేట్ కళాశాలకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెంటనే స్థానిక టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. మదనపల్లె తాలూకా పోలీసుల వివరాల మేరకు.. అంకిశెట్టిపల్లెకు చెందిన పఠాన్ రియాజ్(30) కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. పురుగుల మందు తాగాడు. వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు.

# అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వే రెండవ రోజు నీట్ సర్వే..

**కడప మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ కడప కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు సందర్భంగా సింగపూర్ టౌన్షిప్ నందు జాతీయ నేషనల్ ఎన్ఎస్-ఎస్ ఆదేశాల మేరకు అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వే గురించి, రెండవ రోజు దాదాపుగా 150 కుటుంబాలుకు సర్వే మరియు ర్యాలీ జరిగింది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సింగపూర్ టౌన్షిప్ నందు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి వారి కుటుంబంలో ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారు, కుటుంబంలో సభ్యుల సంఖ్య ఎంతమంది అందులో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువత ఎంతమంది ఉన్నారు నీటు సర్వేపై డోర్ టు డోర్ తిరిగి సమాచారాన్ని సేకరించడం జరిగినది రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, వైవియూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి ఒక బుక్ లెటర్ రూపంలో సర్వే నిర్వహించడం జరిగినది ఇందులో 150 బుక్లెట్లో వారి కుటుంబ సభ్యుల డేటా పూర్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నూర్జహాన్ గారు మాట్లాడుతూ వారం రోజులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడము మరియు సన్మానము చేయడం జరిగినది. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు, సింగపూర్ టౌన్షిప్ ప్రెసిడెంట్ బండి రాఘవరెడ్డి, అధ్యాపకులు చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ అబీబుల్లా రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి, లెక్చరర్లు శ్రీరాములు రెడ్డి, శివ హరి ప్రసాద్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.




# వైసీపీని నమ్మకండి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికలలో వైసీపీ ని నమ్మకండని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. బుధవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 47వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 26వవార్డు వసంతపేట చర్చి, సాయిబాబా కొట్టాలు, అణా బంకు వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, నాయకులు బచ్చల ప్రతాప్, నాయకులు మాజీ కౌన్సిలర్ తలారిపుల్లయ్య, తలారి రమేష్, నందం రామయ్య, బద్వేలి రవీంద్రారెడ్డి, చిన్నా, సుబ్బారాయుడు, సాయిబాబు కొట్టాల శ్రీను, కుమార్, చలమయ్య, సుందరయ్య, గోవర్ధన్, హరికృష్ణ, రామచంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, ఎర్రన్న, పాములేటి నరసింహులు, సోమా బాలయ్య, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ,మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి వెలువలి ప్రతాపరెడ్డి నాయకులు ధనిరెడ్డి శేఖర్ రెడ్డి, నంద్యాల భార్గవరెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాస్కర రెడ్డి, వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి, దస్తగిరి, రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య, జిసిపుల్లయ్య,



నారాయణ సత్యనారాయణ, ప్రతాపరెడ్డి, భగతిసింగ్ కాలనీ శంకర్, గుండ్లూరు రమణ, వద్దిరెడ్డి రామామునిరెడ్డి, మార్తల శ్రీనివాసులరెడ్డి, ఆవుల జయరామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి జయరామిరెడ్డి, వెంకటయ్య, బోనం గురివిరెడ్డి, కేశేపల్లి నాగరాజు, పల్లేటి రాముడు, కేశేపల్లి నాగరాజు, మద్దిలేటి, రాజుపాలెం సంజీవరెడ్డి, ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి, హనుమంతరెడ్డి, పొట్టిపాడు ప్రతాప్, వెంకటసుబ్బయ్య, నంగనూరుపల్లె రామకృష్ణ, వీరుడు, వెంకటస్వామి, రాచమళ్ళ శ్రీనివాసులు, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి, ద్వారకచర్ల రాఘవరెడ్డి, భోగాల గంగిరెడ్డి, గండ్లూరు రమణ, గూడా మల్లి, రిటైర్డ్ డిఇ శివారెడ్డి, మార్తల గురివిరెడ్డి, నంద్యాల ముకుందరెడ్డి, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, నక్కలదిన్నె సుబ్బారెడ్డి, వద్దిఓబుళేసు, దోడియం వెంకటసుబ్బారెడ్డి, ఉప్పలూరు శశ్రీనివాసులరెడ్డి, వెంకటస్వామి, బి.బాబు, చౌటపల్లె రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, నక్కలదిన్నె దానియేలు, మైనార్టీ నాయకులు గఫార్, అబ్దుల్ రసూల్, సొద్దలదిన్నె దస్తగిరి, ఖాదిర్, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని మా నాయకుడు వైయస్ జగన్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయావరణంలో వారం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు పాదయాత్రలో నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవ్వ తాతల పెన్షన్ 3000 చేస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చి వారి హృదయాల్లో నిలిచాడని కొనియాడారు. స్పెషల్ ఆఫీసర్, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ మండలంలోని 6119 మంది వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళల పెన్షన్ దారులకు రూ 17,79,550 పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా మండలంలో మొత్తం 78 పెన్షన్లు మంజూరు అయ్యాయని వారికి రూ 241000 పంపిణీ చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచిన 3000 పెన్షన్తో అవ్వ తాతలు తమ ఆరోగ్యం, మంచి ఆహారం తీసుకొని సుఖంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెంచిన పెన్షన్లు చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహకారంతో ఎక్కడా లేని విధంగా ఎక్కువ పెన్షన్లు మంజూరుకు సహకరించడం హర్షనీయమన్నారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు మరో మారు ఘన విజయం అందించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీటీసీ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలతో అభివృద్ధి ఎమ్మెల్యే సహకారంతో తంబళ్లపల్లె ఘననీయమైన అభివృద్ధి సాధించిందని పొగడ్తలతో ముంచెత్తారు. అనంతరం నూతన పెన్షన్ల



ను ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి,మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర తోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కస్తూరిబా, మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం జనాలను కట్టిపడేసింది. ఎమ్మెల్యే వస్తాడని సభకు భారీ ఎత్తున జనం తరలివచ్చి ఆయన రాలేదని తెలిసి తీవ్ర నిరుత్సాహం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్లు కోటిరెడ్డి, కరీం, ఎంపీటీసీ సరోజమ్మ, కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మల్లయ్య కొండ చైర్మన్ మల్ రెడ్డి,ఆర్ బి కే చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి,ఎంపీడీవో సురేంద్రనాథ్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈ హరినాథ్ వైకాపా జిల్లా బీసీ నాయకుడు రామ్మూర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహేష్ రెడ్డి,మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు, వాలంటీర్లు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# తిరిగి సొంతగూటికి ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

**రాయచోటి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీలో బుధవారం చేరిన సందర్భంగా విజయవాడ లోని టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని నాయకులందరితో మర్యాదపూర్వకంగా పలకరించారు.



# నేడు వైస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని స్థానిక కేజీఎన్ ఫంక్షన్ హాల్లో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం నేడు అనగా గురువారం మధ్యాహ్నం 12:00 లకు జరుగుతుందని, కార్యక్రమానికి మండల ఎంపీపీ, జడ్పీటిసి, వైస్ ఎంపిపి, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ప్రత్యేక అహ్వానితులు -కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్, మండల వైసీపీ కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు, పిఎంఈజిపి మెంబెర్ మరియు ఆర్.బి.కె చైర్మన్,సోషల్ మీడియా కన్వీనర్లు మరియు కోకన్వీనర్లు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ లు,వాలంటీర్లు, అభిమానులు, కార్యకర్తలు, మరియు ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో పోలప్ప విలేకరులకు తెలిపారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి : ఎస్పీ కృష్ణారావు

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** క్రీడల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని అవి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు అన్నారు ఈ సందర్భంగా ఆయన రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లిలో నిర్వహించిన కీర్తి శేషులు గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కడప దయాగ్నోస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ల ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటల పోటీలు కూడా ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు ఆటల్లో గెలుపొంది ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఆట పోటీలలో ఓటమి గెలుపు సహజమేనని ఎవరు కూడా ఓడిన తర్వాత వారిని కించపరచకుండా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు గాలివీటి రామకృష్ణారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ప్రతి ఏడాది లో బాగంగా ఈ మెంట్ నిర్వహించడం జరిగింది అన్నారు ప్రతి ఏడాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నామని కారణం సరిపోకపోవడంతో కాలేజీ కి సంబంధించిన గ్రౌండ్ శుభ్రం చేసి అక్కడ క్రికెట్ టోర్నమెంట్ ఆడడానికి స్థలం ఎక్కువగా ఉండడంతో అక్కడ నిర్వహించామన్నారు. ఈ ఆవరణానికి కాలేజీ ప్రిన్సిపల్ సహకారం ఉందన్నారు అనంతరం వీరనాగిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ కాలేజీకి సంబంధించిన ఆవరణం అన్న కీర్తిశేషులు రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం నిలిచారన్నారు. క్రికెట్ ఆడే సమయంలో ఎవరు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రికెట్ ఆడాలన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మధుసూదన్ రెడ్డి గాలివీటి ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు మరియు క్రీడాకారులు కాలేజీ సిబ్బంది వివేకానంద రెడ్డికి ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు రామకృష్ణారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో అయోధ్య శ్రీ రాముని అక్షింతలు వితరణ కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరం నుండి అయోధ్య రాముని అక్షింతలు రామేశ్వరం, మిట్ట మడి వీధులు, నాగేంద్ర నగర్ లో బుధవారం 3000 కుటుంబాలకు అక్షింతలు రాములవారి కరపత్రము, శ్రీరాములవారి స్టిక్కరు ప్రతి ఇంటికి పంచారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. రాముని అక్షంతలు వితరణ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు బద్వేల్ నాగముని రెడ్డి,ముక్తి రామలింగేశ్వర స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.



## రైతులు, పేదల సంతోషమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగనన్న ప్రభుత్వం

**చిన్నమండెం మేజర్ న్యూస్:**లిచిన్నమండెం మండలం కొత్తపల్లెగ్రామ సచివాలయం, రైతు భరోసా నూతన భవనాల ప్రారంభంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి తో కలసి పాల్గొన్న ఎంఎల్ఏశ్రీకాంత్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువగా పారదర్శకంగా పాలన అందుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.బుధవారం చిన్నమండెం మండలం కొత్తపల్లె గ్రామ సచివాలయం, రైతు భరోసా ల నూతన భవనాల ప్రారంభంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతిగ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లను ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు.రైతులు, పేదల సంతోషమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వై ఎస్ ఆర్ రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందిస్తూ రైతులకు అండగా సీఎం జగన్ నిలిచారన్నారు.రైతు భరోసా కేంద్రాలు రైతువిజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ ప్రజల చెంతకే సీఎం జగన్ పాలనను అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ, రైతు భరోసా భవనాల ప్రారంబ కార్యక్రమాలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి, దేవనా థరెడ్డిలకు సర్పంచ్ భూంసాని అంజలి, లక్ష్మీరెడ్డి, ఎంపిటిసి శ్యామ్, మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి, కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ఆత్మీయ స్వాగతం పలికారు.



## పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

### -జిల్లాలో 1,88,272 మందికి రూ.3000కు పింఛన్ల పెంపు

### - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం కాకినాడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1 నుంచి పెంచిన పెన్షన్ల లబ్ధిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వర్చువల్ విధానంలో లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 3210 మందికి కొత్తగా పింఛన్లు, 1,88,272 మందికి రూ.2750 నుండి రూ.3000 పెంపుదలతో మొత్తంగా 2,26,790 మందికి రూ 67.31 కోట్ల లబ్ధి చేకూరింది.రాయచోటి కలెక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోంది. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలను ప్రజల ముంగిటికే అందిస్తోంది. ఎక్కడ లంచాలు, సిఫారసులకు తావు లేకుండా అర్హత ప్రామాణికంగా పథకాలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారాన్ని అందుకొని అభివృద్ధిలోకి రావాలి. అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులకు ఇకపై ప్రతినెల రూ.2,750 నుంచి రూ.3వేల చొప్పున పెంచిన పెన్షన్ల లబ్ధిని అందజేయడం జరుగుతుంది. జనవరి మాసంలో కొత్తగా 3210 మందికి పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ




పాలనలో ముఖ్యమంత్రి జగన్ నూతన వరవడి సృష్టించారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పింఛన్లను క్రమంగా రూ. 3000 వరకు పెంచి అవాతాతలు, అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములకు ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన తెల్లవారక ముందే లబ్ధిదారులకు పెన్షన్ అందుతోంది. అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూతతో మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రజల గడప వద్దకే సచివాలయం వాలంటీర్లు ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.అనంతరం వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధి రూ. 67.31 కోట్ల మెగా చెక్కును జేసి, మున్సిపల్ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు.

## పాపాయి పల్లె గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర రథం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలం పాపాయిపల్లె గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్పయాత్ర ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజలు బిజెపి నాయకులు పాల్గొన్నారు బుధవారం మండలంలోని దేశ వ్యాప్తంగా ప్రజలక మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేయు కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు నియోజవర్గం పెద్దముడియం మండలం పాపాయిపల్లె గ్రామం కు చేరుకున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర రథం. ప్రభుత్వం తరుపున ,వెలుగు ఏపీఎం వెంకటసుబ్బయ్య ,హెల్త్ డాక్టర్ విజయభారతీ అగ్రికల్చర్ ఆఫీసర్ అరుణ అలాగే గ్రామ సర్పంచ్ బీజేపీ ఓబులేసు మాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుల సి ఆదినారాయణ రెడ్డి సభ్యులు చదిపిరాళ్ల శివ నారాయణ రెడ్డి, ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమ మైనారిటీ మోర్చా ఇంచార్జ




మహమ్మద్ రఫీ, జిల్లా మహిళా ఉప అధ్యక్షురాలు మల్లిశ్వరి పాలూరు మల్లికా జిల్లా పాలూరు వాట్సాప్ అప్ సోషల్ మీడియా కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్ గ్రామ ప్రజల కు పంపిణి చేశారు.

## నేటి సమాజానికి ఆదర్శమూర్తి.. సావిత్రిబాయి ఫూలే

### - మండల విద్యాశాఖాధికారి వీరారెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన చైతన్య మూర్తి..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళా అక్షరాస్యత, బాలిక విద్య, సమాజ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినటువంటి మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించేందుకు మనమంతా నిరంతరం కృషి చేయాలని బండి వీరారెడ్డి, మండల విద్యాశాఖాధికారి, పులివెందుల పేర్కొన్నారు. వాటిలో భాగంగా బుధవారం ఇస్లాంపురం ఉర్దూ హైస్కూల్ నందు ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.'సావిత్రి బాయి పూలే' చిత్రపటానికి పూలమాలలు వేసి లిప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డిలి ఉపాధ్యాయులునివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మరియు వారి శ్రీమతి సావిత్రిబాయి పూలే ఇరువురు 19వ శతాబ్దంలోనే నిరక్షరాస్యత నిర్మూలనకు, కులమత బేధాల, అస్పృశ్యత నివారణకు, సమ సమాజ స్థాపనకు విశేష కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని ఉపాధ్యాయులందరూ తమ వృత్తిపట్ల గౌరవం కలిగి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి సమ సమాజ స్థాపనకు కృషి చేయడం ద్వారా సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించిన వారు అవుతామని పేర్కొన్నారు.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు లలిత రామిరెడ్డి మండల విద్యాశాఖాధికారిని, పులివెందుల బండి వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాధ్యాయులు పి.సనావుల్లా, అబ్దుల్ లతీఫ్, యూనస్,ఇక్బాల్, ఫర్దోస్ జహాన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్ మార్పు కాదు- పేదల జీవితాల్లో ఆనందం వెల్లువిరియాలి

వైయస్సార్ పెన్షన్ కానుక ఇకపై ప్రతినెల 3000 – పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్ మార్పు కాదు అని, పేదల జీవితాల్లోఆనందం వెల్లువిరియాలని, ఇకనుండి వైయస్సార్ పెన్షన్ 3000 రూపాయలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ౦౦డవ వైస్ చైర్మన్ హాఫీజ్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అధ్యక్షతన మూడు వేల రూపాయలు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల మేరకు వివిధ వర్గాల వారికి అందిస్తున్న పెన్షన్ కానుకను విడతలవారీగా 3000 వరకు పెంచుకుంటూ పోతామన్న హామీ మేరకు నేడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేద ప్రజలకు భరోసా కల్పిస్తూ 2,750 రూపాయల నుండి 3000 రూపాయల వరకు పెంచి వాటి మొత్తాన్ని నేడు పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్స్ కోడి రమణ, పార్లపల్లి కిషోర్, విజయ నాయుడు,రంగనాయకులు, పురుషోత్తం డేనియల్, లక్ష్మీ భార్గవి గుల్జార్ బేగం కాంతమ్మ, లక్ష్మీ ప్రసన్న, ఇతర కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పెన్షన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీతో అన్ని వర్గాల అభివృద్ధి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గ పరిధిలోనిపెద్ద ముడియం మండలం మేడిదిన్నె గ్రామంలో బుధవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు లో మినీ మేనిఫెస్టోలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో ఆరు పథకాలను ప్రవేశ పెట్టారు.ఇందులో తల్లికి వందనం కింద పిల్లలను స్కూల్స్ కు పంపే ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.15000 ఇలా ఇంట్లో ఎంత మంది పిల్లలు స్కూల్ కు పంపితే అంత మందికి ఈ పథకం వర్తిస్తుంది.జగన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు అమ్మ ఒడి కింద రూ.15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వివిధ కారణాలు చెప్పి పథకానికి అర్హులుకారని,అర్హులకు సైతం ప్రతి సంవత్సరం డబ్బులు తగ్గిస్తూ అడిగితే స్కూళ్ల మరమత్తులు చేయడానికి అని చెప్పి మరమత్తులు చేయకుండా ఆ సొమ్మును తప్పుదోవ పట్టిస్తున్నాం ́న్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ యొక్క సైకిల్ గుర్తుపై ఓటువేసిఎమ్మెల్యే గా తనను చంద్రబాబునాయుడునిముఖ్యమంత్రిగా గెలిపించాలని అప్పుడే రాష్ట్రంతో పాటు అన్ని వర్గాల ప్రజలుఅభివృద్ధి సాధ్య మన్నారు. పాపా రాయుడు, నాగరాజు,పొన్నపు రెడ్డి జయరామిరెడ్డి, బోడెన్న ,వెంకటేష్, పెద్దపెదయ్య, చిన్నపెద్దయ్య, శ్రీనివాసులు,సురేంద్ర, హరినాథ్, యుగంధర్, శేకర్, సుబ్బారాయుడు, గంగాధర్, రాయుడు, సంజీవ, శ్రీనివాసులురెడ్డి,తెలుగుదేశంనాయకులు, కార్యకర్తలు,దేవగుడికుటుంబఅభిమానులు పాల్గొన్నారు.



లబ్ధిదారునికి పెన్షన్ పెంపు డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# మాట తప్పని సిఎం జగన్

– మార్కెట్ కమిటీ డైరెక్టర్ వి.రామకృష్ణారెడ్డి
– వైఎస్ఆర్ పెన్షన్ పెంపు రూ.3 వేలు పంపిణీ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తూ.. మాట తప్పని సిఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని పులివెందుల మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ వి.రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అలిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రూ.3 వేలు పెన్షన్ డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమాభివృద్ధికీ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల ముందు సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి హామీని నేరవేర్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు వైఎస్ఆర్ పెన్షన్ పథకం కింద ప్రతి లబ్ధిదారునికి రూ.3 వేలు పెన్షన్ ఇవ్వడం జరుగు తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కలిగిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం మళ్లీ పగ్గాలు చేపడుతుందని, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే సిఎం జగన్ ఆశయ లక్ష్యమని అభిప్రాయపడ్డారు. మండలస్థాయి నుంచి గ్రామస్థాయికి ప్రజా పాలన తెచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని..అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనతసిఎం జగన్ దేన న్నారు. ఈ కార్యక్రమంలో మాజీసొసైటీఅధ్యక్షుడువి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిప్రదీప్‌కుమార్‌రెడ్డి,బూత్‌కన్వీనర్ వి.వి. నారాయణరెడ్డి, సచివాలయ సెక్రటరీ లక్ష్మణరావు, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన హామిని నిలబెట్టుకున్న సీఎం

పెంక్షన్లు రూ.3 వేలకు పెంపు, 99 క్రొత్త పెంక్షన్లు మంజూరు – రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేద పెంక్షన్ దారులకు ఇచ్చిన మాటను సీఎం జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటం ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్అర్ పెన్షన్ కానుకను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో వృద్ధులు, పెన్షన్ దారులు తమ కాలు మీద వాళ్ళు నిలబడాలనే సంకల్పంతో పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు పెన్షన్ పెంపు చేసి పెన్షన్ కానుకగా కాకినాడలో నేడు జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. నవరత్నాలు అంటూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్టానికి మరో సారి సీఎంగా చేసేందుకు ఆశీర్వదించాలని, తనను రాజంపేటకు ఎమ్మెల్యేగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దీపం లక్ష్మీ దేవి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఏకుల రాజేశ్వరీ రెడ్డి, కో -ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శోభన్ రెడ్డి,మల్లువెంకట సుబ్బారెడ్డి, సర్పంచులు అవ్వారు జానకి రామయ్య, ఈశ్వర్ రెడ్డి, పి. రవిశేఖర్ రెడ్డి, కొంగాలక్ష్మీరెడ్డి, జ్యోతి లక్ష్మీరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, బోవిల్ల శివశంకర్ రెడ్డి, తుర్రా ప్రతాప్, సయ్యద్ హిదాయతుల్లా, ఎంపిటిసీలు చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల శివయ్య, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, ఎంపిడిఓ పులిరామ్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు,మండలంలోఉన్నటువంటి సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్అర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల ధర్నాకు కాంగ్రెస్ మద్దతు



యుటిఎఫ్ టీచర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలంటున్న కాంగ్రెస్ నేతలు

రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్షణ ఉద్యోగస్తులు గత 20 రోజులుగా సమస్యలను వెంటనే తీర్చాలని ధర్నా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్షణ ఉద్యోగస్తుల కు రెగ్యులైస్ చేసి వారి సమస్యలు ను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు యు.టి.ఎఫ్ టీచర్లు కూడా తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలనినిర్వహిస్తున్నధర్నాకుకాంగ్రెస్‌పార్టీసంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూ.టీ.ఎఫ్ టీచర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలని అదేవిధంగా వారికి ఇవ్వవలసిన బుకాయీలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలోడిసిసిఉపాధ్యక్షుడు దర్బార్ భాష జిల్లా మైనార్టీ సెక్రెటరీ యహియా బాషా,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# మద్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– సీఐ చాంద్ బాషా



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రభుత్వం నియంత్రించిన మద్యం అక్రమ రవాణా చెలామణి, నిల్వలు, విక్రయాలు చేస్తేచట్టపరమైన కఠిన చర్యలు తప్పవనిసిఐ చాంద్ బాషా హెచ్చరించారు. బుధవారం ఆయన ఆదేశాల మేరకు పోలీసులు అక్రమ మద్యం విక్ర యాలపై దాడులు నిర్వహిం చారు. స్థానిక గండిరోడ్డులో రంగారెడ్డి వద్ద ఉన్న అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశారు.ఈసందర్భంగాసీఐమాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కిరణ్, వీరన్న పాల్గొన్నారు.

# రామనపల్లిలో "బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం



**చెన్నూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రామనపల్లి గ్రామ పంచాయతీలోని హరిజనవాడలో బుధవారం కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుత్తా నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు 91వ భూత్ పరిధిలో టీడీపీ నాయకులు,బీసీ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో"బాబుషూరిటీ–భవిష్యత్తుకుగ్యారెంటీ"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు పథకాలఅమలుద్వారాఒక్కోకుటుంబానికిఎంతెంతలబ్దిచెందుతుందో వివరించారు.ప్రతి నివాసానికి వెళ్లి ప్రజలతో మాట్లాడి చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలోపేర్కొన్నరు.అంశాలనుతెలియజేస్తూరాబోయేఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిప్రభుత్వానికి సాగనంపాలని కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుత్తా నరసింహారెడ్డినిఅఖండమెజారిటీతోగెలిపించుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలోముండ్లనరసింహారెడ్డి,కత్తి లక్షుమయ్య, టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగులకు సాయినాథ్ శర్మ పదిలక్షల భీమా

### మానవత్వం ఉన్న మహామనిషి సాయినాథ్ శర్మ - అంగనవాడి ఉద్యోగుల్లో వెల్లి విరుస్తున్న ఆనందం..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గంలోనికమలాపురం, పెండ్లి మర్రి, వీరపునాయుని పల్లె, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, వల్లూరుమండలాలలోని అంగనవాడి ఉద్యోగులకు కమలాపురం నియోజక వర్గ ప్రజా నాయకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో పది లక్షల రూపాయల యాక్సిడెంట్ భీమా పథకం ప్రారంభించారు. కమలాపురం పట్టణంలోని సాయినాథ్ శర్మ కార్యాలయంలో బుధవారం నాడు సాయంత్రం ఈ కార్యక్రమం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్సూరెన్స్ కార్యక్రమానికి ఇండియన్ పోస్టల్ కడప జిల్లా అధికారి సుశీల్ కుమార్, ఇండియన్ పోస్టల్ బ్యాంక్ అధికారులు రాజ గోపాల్, విజయ బాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నెమలి రమణా రావు తదితరులు ఈ కార్యక్ర



మానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎలా పోస్టల్ శాఖ అధికారి విజయబాబు మాట్లాడుతూ చిరుద్యోగులైన అంగ న్వాడి ఉద్యోగులకు సాయినాథ్ శర్మ మంచి మనసుతో పది లక్షల రూపాయల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేయడం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు ప్ర ప్రథమంగా ఇటువంటి సంక్షేమ కార్యక్రమం సాయినాథ్ శర్మ చేపట్టడం ఈప్రాంతాఅంగనవాడిఉద్యోగుల అదృష్ట మ న్నారు. సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతోమందికి చిన్న పిల్లల నుంచి గర్భవతులవరకునిజాయితీగా నిబద్ధతగా సేవ లందిస్తున్నఅంగన్వాడీల ఉద్యోగు లకు తాను చేస్తున్న ఇన్సూరెన్స్ సహాయం కాదనిఇదిఒక బాధ్యతతో కూడు కున్న కార్యక్ర మన్నారు. నియో జక వర్గ వ్యాప్తంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వ హిస్తు న్నా మన్నారు. ఎంతో దూరంనుంచి ప్రాజెక్టు కార్యాలానికిఅం గన్వాడి ఉద్యోగులు వస్తుంటారని అటు వంటివారికి ఒక మంచిభరోసా భద్రత ఇవ్వాల నేసం కల్పంతోఈ కార్యక్ర మం నిర్వహి స్తున్నా మన్నారు. కమ్యూనిస్టు నియోజకవర్గ నాయ కుడుచంద్ర అంగన్వాడి ఉద్యో గుల వివరాలు అందించారని చెప్పారు. గ్రామాల్లో పనిచేసే అంగనవాడిఉద్యో గులు ఇటు వంటి చీకుచింత లేకుండావారికిఐదుసంవ త్సరాల పాటు సంవత్సరానికిపదిలక్షలుచొప్పు న ఇన్సూరెన్స్ కార్యక్రమంనిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని అంగనవాడి ఉద్యో గులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు..

# సావిత్రిబాయి పూలే స్థానం దేశచరిత్రలో మహొన్నతమైంది

### - కొనియాడిన వీసీకే నేత పీటీయం శివప్రసాద్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు అహుతి చేసిన క్రాంతిజ్యోతి మాతా సావిత్రిబాయి పూలే అని,ఆమె 193వ జయంతి కార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు.బుధవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద వీసీకే పార్టీ,భారతీయ అంబేడ్కర్ సేన ప్రతినిధులు సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈసంద ర్భంగా వీరు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీటీయం శివప్రసాద్ మాట్లా డుతూ ఆధునిక భారతతొలిమహిళా ఉపాధ్యా యినిగా సావిత్రిబాయి పూలే భారతదేశ చరిత్ర పుటల్లో చిర స్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. బాల్య వివాహాలు, సతీస హగమనం, అంటరాని తనం వంటి దురాచారాల నిర్మూలనకు ఆమె పోరాటం చేశారని, వితం తువులకు పునర్వి వాహాలు జరిపించారన్నారు. సావిత్రిబాయి జీవితం, పోరాటాలు,త్యాగాలును నేటి సమాజం అధ్యయనం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఆమె చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అయన డిమాండ్ చేశారు.వీసీకేపార్టీరాష్ట్రప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్,బాస్ కేంద్రం కమిటీ సభ్యుడు బురుజు లక్ష్మీనారా యణలతోపాటు బాస్ వీసీకే నాయకులు నీరుగట్టి రమణ,గిన్నెల మనో హర్ రెడ్డి, పి.రవిశంకర్, వై.చిన్న,సద్దల శశికు మార్,రాయల్ సూర్య,బురుజురెడ్డిప్రసాద్,హైదర్ వల్లి,డి. మోహన, వైకాపా నాయకుడు పవన్ తేజ పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో వేతన సవరణ తక్షణం చేపట్టాలి

**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :**
ఎల్ఐసి యాజమాన్యం సంస్థలో వేతన సవరణ తక్షణం చేపట్టాలని సిబ్బంది సంఘాల జాయింట్ ఫ్రంట్ నాయకులు జె.చంద్రపాల్, అవధానం శ్రీనివాస్, శైలజలి డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అలవలపాటి రఘునాథరెడ్డిలి ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, డిసెంబర్ నెలలో చర్చలని ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి, వాటిని అర్ధాంతరంగా వాయిదా వేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగంలో వేతన సంవత్సరం చర్చలు కొలిక్కి వచ్చాయని, ఎల్ఐసి లో వేతన సవరణ గడువు ముగిసి 18 నెలలైనా,




ఇంకా చర్చలే ప్రారంభం కాకపోవడం అన్యాయం అన్నారు. ప్రైవేటు కంపెనీల నుంచి అనైతిక పోటీ తర్వాత కూడా బీమా రంగంలో ఎల్ఐసి ని ప్రపంచంలోనే నాలుగవ బలమైన బీమా సంస్థగా నిలబెట్టిన ఘనత సిబ్బందిదేనని అన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బంది విషయంలో 14% యాజమాన్య పిఎఫ్ వాటా ఇస్తూ తక్షణం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అన్ని కేడర్లలో ఎల్ఐసి లో అవసరమైనమేరనూతన నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సిబ్బందికి సంబంధించిన అంశాలలో యాజమాన్య ఏకపక్ష వైఖరిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ల నాయకులు సుధీకర్, ఎల్లారెడ్డి, అక్బర్ బాషా, సరళ, వారిజాతమ్మ, అయ్యవారు రెడ్డి,నజీరుల్లా,కుమార్, శ్రీకృష్ణ, వసుప్రద, అమీనా పర్వీన్, అప్పయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రారంభించిన బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు రాజంపేట మండలం పోలిఅప్పారాజుపేట సమీపంలో బుక్కే కృష్ణ నాయక్ ఫీలింగ్ స్టేషన్ నూతన ప్రారంభోత్సవానికి మున్సిపల్ కౌన్సిలర్ బుక్కే విష్ణువర్ధన్ నాయక్ ఆహ్వానం మేరకు విచ్చేసి వారిని వారి కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించి పుష్పగుఆయనతోపాటుఅందజేసి వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, 5 వార్డ్ అధ్యక్షుడు తేజాల ఆనంద్, తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయ్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ ఆళ్లగడ్డరామగోవిందరాజు,పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య యాదవ్,సి.మహేష్ నాయుడు, జవ్వాజి మోహన్, నాగార్జున, ఆంజనేయులు ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 32 మంది మిట్స్ విద్యార్థులకు జిందాల్ స్కాలర్షిప్స్

### - ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ చదువుతున్న 32 మంది విద్యార్థులకు జిందాల్ స్కాలర్షిప్ లు అందాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయు విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా అత్యధికంగా 33000 మరియు తక్కువగా 10000 చొప్పున మెరిట్ బేసిస్ తో ఈ స్కాలర్షిప్స్ అందజేస్తున్నట్లు ఆయన అన్నారు.స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా,మౌలాలి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్యానికి వ్యాయామమే శ్రీరామరక్ష

### - గైనకాలజిస్ట్ శరణ్య రెడ్డి




**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** ఆరోగ్యానికి వ్యాయామమే శ్రీరామరక్ష అని గైనకాలజిస్ట్ శరణ్య రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యం- తల్లుల భవిష్యత్తు ఆరోగ్యం అను అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో శరణ్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆహార నియమాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడపడితే అక్కడ తినడం ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. అలాగే ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## టైక్వాండోలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పోరుమామిళ్ల క్రీడాకారులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** డిసెంబర్ నెల 30,31వ తేదీలలో విజయవాడ కృష్ణలంక నందు జరిగిన రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో పోరుమామీళ్ళకుచెందిననలుగురుక్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. వీరు రాజస్థాన్ రాష్ట్రం నందు జనవరి నెల19నుండి21 తేది వరకు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. జూనియర్స్‌విభాగంలోసాయిప్రీతి,నయీం,సాయిమనోజ్‌లకు బంగారు పతకాలు, అషిక్ ,మాహీర్‌లకు రజక పథకాలు.సీనియర్ విభాగములో సంగా భవ్యకు బంగారుపతకము,తస్లీమ్‌రజతపతకం,ఉస్మాన్ కు రజత పతకం సాధించారు. ఈపోటీలనుకోచ్‌మేనేజర్‌గాఉస్మాన్‌సుభాష్‌లు పాల్గొన్నారని మాస్టర్ తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్‌లో కౌన్సిలర్ జే సియస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో వైఎస్ జగన్ చిత్ర పటానికి పాల అభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి లు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వ తాతల సంక్షేమం కోసం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3000 రూపాయల పెన్షన్‌ను తమ ఇంటివద్దకే పంపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిజగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. కో ఆప్షన్ చంద్రమౌళి, సచివాలయంకార్యదర్శులు, వాలంటీర్ లు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోనిపాత ఎం.ఎల్.ఏ ఆఫీస్ లో బుధవారం సావిత్రి భాయ్ పూలే జయంతి కార్యక్రమం జె. సి. ఎస్ ఇంచార్జి చంద్ర మౌళి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, స్టేట్ సివిల్ సప్లయస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్



హఫీజ్ హాజరైనారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ స్వామి, కౌన్సిలర్లు, మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్ చంద్రమౌళి, నాయకులు నూరుల్లా, వీరా,శేషయ్యగౌడ్,నాగరాజు, సంపత్, రమేష్, తిరుమలేష్ మస్తాన్, రవి, హేమలత,పుష్ప తదితరులు పాల్గొన్నారు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డు నందు వున్న పూలే సర్కిల్ వద్ద సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమం ఉత్సవ కమిటి ఛేర్మెన్ ఎర్రగొల్ల గోపాలస్వామి యాదవ్,పూలే ఆశయ సాధన సమితి ఛేర్మెన్ బద్వేలు గురుమూర్తి సంయుక్త ఆధ్వర్యాన ముఖ్య అతిథులుగా రెవెన్యూశాఖ డివిజనల్ అధికారి వెంకటరమణ ,బద్వేలు మున్సిపల్ ఛేర్మెన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి,సగర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ గానుగపెంట రమణమ్మ, యోగివేమన విశ్వ విద్యాలయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కె.సి సుబ్బారావు, వై.యస్.ఆర్.సి.పి గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జీ గానుగపెంట బంగారు శ్రీనివాసులు హాజరై సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆర్.డి.ఒ మాట్లాడుతూ సావిత్రబాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా ఖండాలా ప్రాంతం లో 1831 జనవరి 3,జన్మించి పూలేను వివాహమాడి భర్త వద్ద విద్య నేర్చుకొని పూలే అంటరాని బాలికల విద్య కొరకు 1848 పూణే లో ఏర్పాటుచేసిన పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా చరిత్రను ఎక్కారు.ఆమె స్త్రీల విద్య కొరకు చేసిన సేవ ఎంతో గొప్పదని ప్రశంసించారు.గురుమూర్తి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త చేసిన కుల నిర్మూలన,సారా వ్యతిరేక పోరాటం,కార్మికోద్యమాలలో వెన్నంటి నడిచారు.సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అనంతరం 2024 సావిత్రిబాయి పూలే కాలండర్లను పూలే సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు.అన్ని రంగాల్లో మంచిగా పనిచేసిన మహిళలకు,బద్వేలు పట్టణ మహిళా కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వజ్రాల వెంకటస్వామి, అనిల్ కుమార్ రాజు, రామ సుబ్బయ్య యాదవ్, సాగర్ ,యు.రమణ యాదవ్, పి.శ్రీనివాసుల్ రెడ్డి,సాంబశివారెడ్డి,ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు చాంద్ బాష,బద్వేలు పట్టణ అధ్యక్ష కార్య దర్శులు యస్.ఎ సత్తార్,అన్వర్ బాష,జాతీయ బి.సి సంక్షేమ సంఘ కడప జిల్లా అధ్యక్షులు బుర్రి రాజగోపాలయ్య డి.వై.యఫ్.వై పట్టణకార్యదర్శిజి.నాగార్జున,దళితనాయకులు పి.వెంకట రమణ,ఓ.యస్.విప్రసాద్,యు.మునెయ్య, రవి,వెంకట రమణ, రంగరాజు, రాజ గోపాల్, రెడ్డయ్య యాదవ్, మహీర్,అల్లాబకాష్ ,మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోనీ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే పుట్టినరోజు సందర్భంగా పోరుమామిళ్ల మండలంలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశయ్య, రత్నస్వామీ, ఉపాధ్యాయులు సత్తార్, భూపాల్ రెడ్డి, చెన్నయ్య, శ్రీనివాసులు, పుల్లయ్య, బాష, సికే శ్రీను, సురేంద్ర, వెంకట్రామిరెడ్డి, వారణాసి రవి, రాజశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ మైదుకూరు అసెంబ్లీ కమిటీ దువ్వూరు మండలంలోని చింతకుంట గ్రామంలో సావిత్రిబాయి193వ జయంతి వేడుకలు బి ఎస్ పి అధ్యక్షుడు నాగార్జున అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మండల పరిధిలో చింతకుంట గ్రామంలో బుధవారం జరిగినఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జయరాం హాజరై ముందుగా చదువుల తల్లి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే గారు సమాజంలో ముఖ్యంగా మహిళల చదువు కోసం, తమ కష్టాలను ఏమాత్రం లెక్క చేయకుండా తన ప్రాణాలను ఫణంగా పెట్టి మహిళాభివృద్ధికి నిరంతరం ఏనలేని కృషి చేయడమే కాకుండా నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని మరెన్నో గొప్ప పోరాటాలు చేసిన మాతృమూర్తి మహిళ అని అన్నారు. మహిళల జీవితాలలో వెలుగులు నింపిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఏసోబు, పెద్ద ఎత్తున మహిళల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా మణులకు ఘనంగా సన్మానం



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పాత రిమ్స్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ నీలవేణి, ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి లక్ష్మీదేవి లో మాట్లాడుతూ భారతదేశ తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కిన మహిళా మణిదీపం సావిత్రిబాయి పూలే అన్నారు. అనాధ ఆశృశీత బాలికల చదువు చెప్పుటకు ముందుకు రాని పరిస్థితులలో తన భర్త స్థాపించిన బాలికల పాఠశాలలో అనివార్య పరిస్థితులలోఉపాధ్యాయురాలుగా పనిచేసి ఆధునిక భారత తొలి ఉపాధ్యా యురాలుగా చరిత్రకెక్కిన మణిదీప్ మహిళా మణిదీపం సావిత్రిబాయి పూలే అన్నారు. ఎన్నో ఒడిదుడుకులకు ఎదుర్కొని, అవమానాలు భరించి బాలికలను విద్యావంతులు చేయాలని ఆమె ఆశయం మహిళా మణులకు ఆదర్శమన్నారు. చట్టసభలలో స్త్రీ లకు కేటాయించిన 23% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు వారి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను కేటాయించి, విద్యా ఉద్యోగాలలో బీసీ మహిళలకు ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ నీలవేణి, మల్లేశ్వరి లక్ష్మీదేవి లను మహిళలు పూలమాలలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, సీనియర్ బీసీ నాయకులు కళ్యాణ్ సుధాకర్ మునిరత్నం గౌడ్, తదితరులు పాల్గొన్నారు..




## చైతన్య సంస్థలో

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దేవతా నగర్, నాలుగవ క్రాస్,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థచే నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల యందు సంస్థ అధ్యక్షులు ఎం.పి ఆనందన్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 193 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా పిల్లలు మరియు అధ్యాపక బృందం సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే వేషధారణలో ఉన్న ఐశ్వర్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయురాలు,స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిని,గొప్ప కవి రచయిత్రి సావిత్రిబాయి పూలే అని,ఆమె అడుగు జాడల్లో ఈతరం బాలికలు, మహిళలు నడయాడాలని ఆకాంక్షించారు.అనంతరం చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ ఏ.కవితా రాణి మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను ప్రతి ఆడపిల్ల ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు సావిత్రిబాయి పూలేపై,వ్యాసరచన పోటీలు, పాటలు తదితర పోటీలలో పాల్గొని బహుమతులు గెలిచారు.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ,చిన్నారులు పాల్గొన్నారు.

**– వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.



సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను వాల్మీకి సంఘం చేనేత మహిళలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ అప్పటి సనాతన ధర్మం,సంప్రదాయాలు,కట్టుబాట్లు,పద్ధతులు మధ్య మహిళా లోకం వివక్షను చూసి చెల్లించిన సావిత్రిబాయి పూలే విద్యతోనే మహిళా అభ్యుదయం సాధ్యమని తాను విద్య నేర్చుకుని మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలిగా మారారన్నారు.మహిళా పక్షనా నిలబడి మహిళా సంఘసంస్కర్తగా మహిళాభ్యుదయానికి ఆమె కృషి చేశారని కొనియాడారు.ఆమె చరిత్రను మహిళలందరికీ వివరించి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అరవ నిర్మలమ్మ, వలసలఅరుణ, డి.నాగవేణి, జి.మధుర, ఎం.కుమారి, వి.సుజాత, బి.శివమ్మ, ఆర్.నాగమణి,వి.శంకరమ్మ,ఉపాధ్యక్షుడుసద్దల జయసింహ,మదనపల్లిటౌన్‌అధ్యక్షుడు మంజునాథ్, శ్రీనివాసులు, పారుపట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు జన విజ్ఞాన వేదిక నాయకులు బాల సుజన్ కుమార్లు పాల్గొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు బాలికలకు మొదటి పాఠశాలను దేశంలో ప్రారంభించి మహిళలను విద్యావంతులను చేశారనికొనియాడారు.బాల్య వివాహాలకు సతి సవానానికి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేసిన సంఘసంస్కర్త అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సుప్రదీప్, రాజు,సుజయ్, ఉపాధ్యాయులు తులశిస్వారయ్య, చంద్రబాబు రెడ్డి గోపాల్ రెడ్డి, యోహన్, శంకర్ రెడ్డి,ప్రభు కుమార్, ఉపాధ్యాయులు రాణి, సువాసిని జయప్రద ప్రమీల సుగుణ సుబ్బమ్మ పావని తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మహిళలందరికీ ఆదర్శం

**– బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులు బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకున్నారు.సభలో వక్తలు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడినారు.కళాశాలకు చెందిన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజ సి.ఎస్ ఐక్యూయేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ గన్నవరంశ్రీదేవి దగ్గరుండిఈకార్యక్రమాన్నినడిపించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.రాఘవరెడ్డి,డాక్టర్ డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు

– పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి





**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాజకీయాలకు అతీతంగా అర్హతేప్రామాణికంగా అర్హులం దరికి పింఛన్లు మంజూరు చేసిన ఘనత వైఎస్ ఆర్ సీపీ దని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పెన్షన్‌పెంపు వారోత్సవాల్లో భాగంగా బుధ వారం మండల పరిషత్ కార్యాలయఆవరణంలోఎంపిడిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయ స్సార్ పెన్షన్ కానుక పింఛన్లు పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇచ్చిన మాట ప్రకా రం మూడు వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పెన్షన్ కానుక వృద్దులకు, వితంతువులకు ఆసరాగా ఉంటుందన్నారు. గతంలో పింఛన్ల కోసం పడిగాపులు కాసే పరిస్థితిఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పంపిణీలో ఎక్కడా రాజకీయాలు చేయలేద ́న్నారు. అర్హత ఉంటే పింఛన్లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్య క్షులు ఆర్ఎస్ ఆర్ చిన్నా,సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురాం రెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,తుంగా చంద్రశేఖర్ యాదవ్, దుంప నాగిరెడ్డి,ఎం సుదర్శన్ రెడ్డి, పి.సికేశవరెడ్డి, ఉత్తమ రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ,ఈఓపిఆర్డి సురేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ వెంకట రమణ,ఏపియం గంగాధర్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, చిన్న పరిశ్రమల శాఖడైరెక్టర్ చల్లా వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాసరాజు,వాలంటరీ లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పులివెందుల ప్రజలపై అభిమానంతో అభివృద్ధి పరుగులు

అర్ధ జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తున్న ఎల్లో మీడియా – పులివెందుల ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అడ్రస్ లేని వ్యక్తులు టిడిపి నాయకులు – జెసిఎస్ పట్టణ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల ప్రజల పై అభిమానంతో సొంత నియోజక వర్గంపై మమకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే అర్ధ జ్ఞానంతో అసత్య ఆరోపణలతో ఆంధ్రజ్యోతి ఈనాడు లను అడ్డం పెట్టుకొని బురద జల్లె ప్రయత్నాలను బిటెక్ రవి చేస్తున్నారని పులివెందుల ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు అడ్రస్ లేని వ్యక్తులు ఎలక్షన్ సమయంలో మాట్లాడటం టిడిపి నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అని పులివెందుల జెసిఎస్ పట్టణ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా ఇటీవల బీటెక్ రవి పులివెందుల అభివృద్ధిపై చేసినటువంటి అసత్య ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్షానికి ఒకసారి ఏబీఎన్ అధినేత రాధాకృష్ణన్ కలిసిన అనంతరం పులివెందులలో జరుగుతున్నటువంటి అభివృద్ధిపై విషం చిమ్మే ప్రయత్నాలు షరా మామూలుగా జరుగుతున్నాయని భావితరాలకు మంచి వాతావరణాన్ని సృష్టించే చర్యలలో భాగంగా పులివెందులను సుందరీకారంగా తీర్చిదిద్దుతుంటే హేళనగా మాట్లాడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఆర్టీసీ బస్టాండ్ లాంటి భవనాలలో చిన్నచిన్న తప్పిదాలను రాజకీయంగా వాడుకుంటు న్నారని నిజంగా ప్రజల సంక్షేమంపై హౌసింగ్ కాలనీ ఇళ్లకు సంబంధించిన స్థలంపై కోర్టులో ఫిల్ దాఖలు చేయడం ఎంతవరకు సబబు అని , ఉలిమెల్ల మరియు రాణి తోపు బోటింగ్ పరిసర ప్రాంతాలకు సంబంధించి ఎర్రబల్లె నీళ్లు ముంచెత్తుతాయి అంటూ ప్రభుత్వ ధనం వృధా అవుతోంది అంటూ కాకి లెక్కలతో కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని రాజ్యాంగంపై మహిళలపై ప్రెస్మీట్లో అపార ప్రేమ చూపిస్తున్న టిడిపి నాయకులకుచంద్రబాబు బూటకపు హామీల తోరైతాంగ రుణమాఫీని అక్కచెల్లెమ్మల రుణమాఫీని అటకెక్కించిన విషయాలను ఎందుకు ప్రశ్నించలేదని, పులివెందుల ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే వైయస్ కుటుంబీకుల బాటలో నడవాలని రాజకీయా లకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు కాలంలో కూడా సంక్షేమ పథకా లను పేద ప్రజల ముందు ఉంచినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డి ఇదే అని పులి వెందులలో కూడా అత్యంత వెనుకబడిన వర్గాలను కూడా రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి పరిచినది ఘనత ముఖ్యమంత్రి దే అని, జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక తీసుకుం టున్నది వాటికి పరితపిస్తున్నది జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి అని, ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి ప్రభుత్వ పనితీరుపై విషం జిమ్మి చర్యలు సరికావు అని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత ఘనవిజయం సాధించి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి రెండవ సారిప్రమాణ స్వీకారం చేయనున్నారని పార్నపల్లి కిషోర్ ధీమా వ్యక్తం చేశారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## వనవాసం ముగిసింది..కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉభయ రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి వనవాసం ముగిసిందని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ నేతలు రామకృష్ణారెడ్డి, లీలా శ్రీనివాస్, సోమశేఖర్ రెడ్డి, చెన్నకృష్ణ, పృధ్వీ, శ్రీనివాసులు తులసిరెడ్డిని కలిశారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో10ఏళ్లనంతరంతిరిగికాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ, రేపు ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ అన్న నినాదంతో ప్రచారం చేయా లని సూచించారు. అలాగేకాంగ్రెస్6 సూత్రాల కార్యక్రమం అమలుపైప్రజల్లోకితీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు కాంగ్రెస్ దేనని, మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లాంటిఅగ్రనేతలురాష్ట్రంలోపర్యటిస్తా రని, అందుకుకాంగ్రెస్‌నేతలుసిద్ధంగా ఉండాలని కోరారు. **కాంగ్రెస్ నేతకు భరోసా..**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న స్థానిక కాంగ్రెస్ నేత వేమయ్యకు తులసిరెడ్డి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, వైద్యుల సూచనలు పాటిస్తూ..ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల హక్కుల కోసం పోరాటం



**కడప మేజర్‌న్యూస్ :** మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా భావించి సావిత్రిబాయి పూలే అనేక పోరాటాలు చేశారని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం బాషా అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగాజరిగిన కార్యక్రమంలో ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కరణ రచయిత్రి అయినా సావిత్రిబాయిపూలేమహిళలహక్కుల కోసం ఎనలేని పోరాటాలు చేశారన్నారు. ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి1843జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించడంజరిగిందన్నారు. చాలామందికి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలేభార్యగామాత్రమేతెలుసుననిఆమెమహిళలవిద్యాభివృద్ధికికృషి చేశారన్నారు..

# అంగన్వాడీల అరెస్టు వైకాపా నిరంకుశత్వానికి నిదర్శనం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా మదనపల్లి పట్టణంలోని అంగన్వాడీలు శాంతియుతంగా తమ నిరసన తెలుపుతుంటే పోలీసుల అరెస్టు చేయడం వైకాపా ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అంగన్వాడీల అక్రమ అరెస్టు విషయం తెలుసుకున్న ఆయన బుధవారం పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులతో కలిసి తాలూకా పోలీస్ స్టేషనుకు చేరుకుని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కనీస వేతనం అమలు,గ్రాట్యూటీ అమలు,మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించడం,నాణ్యమైన పౌష్టికాహారం సరఫరా చేయడం, హెల్పర్లకు పదోన్నతులు కల్పించడం తదితర సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు 23 రోజులుగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం కానీ, ముఖ్యమంత్రి కానీ స్పందించకపోవడం శోచనీయమన్నారు.వారి సమస్యలను పరిష్కరించకపోగా,కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తుండడం బాధాకరమన్నారు.అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను విస్మరించారని,వారి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల రూరల్ అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ,మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ నగర్ షిర్డి సాయిబాబా మందిరములో 4న ప్రత్యేక పూజాకార్యక్రమాలు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటలోని రామ్ నగర్‌లో ఉన్న షిర్డి సాయిబాబా మందిరమునందుఈ నెల 4వతేది గురువారం ప్రత్యేక పూజలు ఉదయం 6గంఅభిషేకం 7-30 గంపుష్పాభిషేకం తదుపరి ఉదయం 10-00 గంలకుసామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతముసాయంత్రం 5-45నిలకు పల్లకీ సేవ సాయంత్రం 6-00 గంలకుసహస్ర దీపార్చన 1000 దీపాలతో శివలింగాకారము అభిషేకపూజలు ప్రతిరోజు ఉదయం 6-30గం జరుగును. అభిషేకమునకు 300/-రు చెల్లించవలెను. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము అభిషేకములు చేయదలచినవారు. అన్నదానమునకు ధనరూపేన,వస్తురూపేనఇవ్వదలచినవారుఆలయఅర్చకులను సంప్రదించాలని ఆలయ చైర్మన్ వైస్ చైర్మన్‌లు డాక్టర్ సుధాకర్, అడ్వకేట్ లక్ష్మి నారాయణ తెలిపారు.కావున, భక్తాదులు అందరూ పై సదవకాశమును సద్వినియోగపరచుకొని కార్యక్ర మములో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

# దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలి

– కలెక్టర్‌ను కోరిన బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజును కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరికృష్ణ తదితరులు. బుధవారము దువ్వూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విచ్చేసిన కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజును కలిసి దువ్వూరు సెంటర్లో నిరుపయోగంగా ఉన్న పాడుబడ్డ పోలీస్ క్వార్టర్ స్థలాన్ని వెంటనే ఏపీఎస్ఆర్టీసీ వారికి అప్పగించి, అక్కడ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ బిజెపి నాయకులు

# చెర్లోపల్లి, పోతులపల్లె గ్రామాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

టిడిపి మా రెడ్డి జయ భరత్ రెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో సంపాదన సృష్టించి ప్రజలకు పంచాలంటే అది చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని చెర్లోపల్లి, పోతులపల్లె గ్రామాల్లో లిబాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ రోజు ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడి కృషే అన్నారు. గ్రామాలలో సంపాదను సృష్టించి ప్రజలకు పంచాలంటే అది చంద్రబాబునాయుడు తోనే బీటెక్ రవి తోనే సాధ్యమని అందుకోసమే చంద్రబాబు నాయుడు కు గ్రామాల్లో ప్రజా ఆదరణ పెరుగుతోందన్నారు. మనం అందరం సమిష్టి కృషితో టీడీపీ విజయానికి కృషి చేస్తూ, సీఎం గా చంద్రబాబు నాయుడు ను గెలిపిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన రెడ్డి. చెర్లోపల్లి, పోతులపల్లెటీడీపీనాయకులు సుధాకర్ రెడ్డి.రమంజలరెడ్డి చంద్రమోహన్ .రమణయ్య అనీల్ కుమార్ రెడ్డి.ప్రసాద్ రెడ్డి .శేకర్ రెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి గవేంద్ర రెడ్డి, గంగసేఖర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, తొండూరు మండల కంచిరెడ్డి టీడీపీ నాయకులు ఇనగలూరు బాబు రెడ్డి,విశ్వనాథ రెడ్డి, మారుతి దేశాయి రెడ్డి, బైరెడ్డి గంగాధర్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, మల్లెల నాగిరెడ్డి, సుబ్బారెడ్డి,బాలాగంగి రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి.చంద్ర మోలిశ్వర రెడ్డి. నాగిరెడ్డి. రామ సురారెడ్డి.గంగయ్య. రవికుమార్ రెడ్డి.జగన్ రెడ్డి తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మెకు దిగిన మునిసిఫల్ కార్మికులు

– సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్,కార్పొరేషన్,నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు బుధవారం సమ్మెను ప్రారంభించారు.ఇందులో భాగంగా మదనపల్లి మునిసిపల్ కార్యాలయం ముందు మునిసిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సమ్మెను ప్రారంభించారు.ఈ సమ్మెకు మదనపల్లె నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి దారం అనితలు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్రి సురేష్ కుమారుతో కలిసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్, కార్పొరేషన్,నగర పంచాయతీలలో పనిచేస్తున్నటు వంటి ఔట్ సోర్సింగ్ మరియు పర్మినెంట్ పారిశుధ్య,ఇంజనీరింగ్ విభాగాల్లో మునిసిపల్ స్కూల్ స్వీపర్ల, డ్రైవర్ల,పార్క్ వర్కర్ల, సమస్యల పరిష్కారం చేయాలని, పారిశ్రామిక వివాదాలచట్టం – 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ (2) ప్రకారం కార్మికులకు సంక్రమింపబడిన హక్కులు అమలు చేయాలని 17 డిమాండ్లతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు సమ్మె బాటపట్టారని, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి, వై.యస్.ఆర్‌టి.యు.సి,టియన్.టి.యు. సి,స్వతంత్ర కార్మిక సంఘాలు కలసి మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి నేడు సమ్మెలోకి వెళ్ళామన్నారు.ఎన్నికల సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోఏప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మునిసిపల్ కార్మికులకు సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఈ రోజు సమ్మెకు 17 డిమాండ్లతో పోయామని మాయొక్క డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. మునిసిల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మొదటిరోజుజనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో ఉన్న అన్నివర్గాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ఎఐటయూసి మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ జిల్లా నాయకులు మస్తాన్, వరప్రసాద్, గోపాల్, ఇంద్రాణి,మదనపల్లి మున్సిపల్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, పృథ్వీ రాజ్,వాసు,మధు,కార్మికులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరుజాబితా తయారు చేయాలి : జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** తప్పులు లేని ఓటరుజాబితా తయారు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్,అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తమ కార్యాలయం నుండి 2024,సాధారణ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. పిఎస్ఇ, డిఎస్ఇ అంశంలో బాగంగా 7, 15, 30 రోజులు పైబడిన దరఖాస్తులనుక్షుణ్ణంగాపరిశీలించివెంటనే పరిష్కరించాలన్నారు. పీఎస్ఈ, డిఎస్ఈలో వందశాతం ఫారం 7 జనరేట్ చేయాలన్నారు. డబు ల్ ఎంట్రీలు ఉండకుండా చూసే బాధ్య తతాసిల్దార్లు, ఆర్డీవోలపై ఉంద న్నారు. క్లస్టర్ వారీగా ఫారం7, ఫారం 8 సాంకేతిక సమస్యతో పెండింగ్ ఉన్నవాటిపై బిఎల్ఓలతో తాసిల్దార్లు సమావేశం నిర్వహించి వెంటనే పరిష్కరిం చాల న్నారు. ఓటర్ గుర్తింపుకార్డులుఎప్పటికప్పుడు పంపిణీ చేయాల న్నారు.డూప్లికేట్‌ఓట్లును ఒకటికి రెండుసార్లుపరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తొలగించాలన్నారు.అన్నమయ్య జిల్లాలో పెండింగ్ ఫార్మ్‌లేకుండావెంటనేక్లియర్ చేయాలని ఈవిజయాన్నిప్రతిఒక్కరూసీరియస్‌గాతీసుకోవాల న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలలో ఎన్నికల విభాగంఅధికారులకు తగు సూచనలు జారీ చేశారు.

# కొత్త పథకాల సాధనకై మరో పోరాటం : దండు వీరయ్య మాదిగ




**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏపీఎమ్మార్పీఎస్ గ్రామ మండల స్థాయిలో ఉద్యమాన్ని పటిష్టపరిచేందుకు కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నమని దండు వీరయ్య మాదిగ బుధవారం పట్టణం లోని మార్కెట్ యార్డ్ లో జరిగిన రాష్ట్ర ముఖ్య కార్యదర్శుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన దిశగా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు కొత్త పథకాల సాధనకై మరో పోరాటం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు పేదరికం నిర్మూలణలొ భాగంగా పేదలకు నాణ్యమైన విద్య, ప్రజా ఆరోగ్యం, గర్భిణీ స్త్రీలు, బాలింతల పోషణ, తీర్చడానికి పోరాటం కొనసాగించడం జరుగుతుందన్నారు. సామాజిక భద్రత పింఛన్ వయోపరిమితి 50 సంవత్సరాలకు తగ్గించాలని అర్హులైన వారందరికీ నెలకు 6000రూపాయలుపెంచాలని ప్రమాణం కొరకు ప్రతి ట్రైన్ కు 3 ప్రత్యేక భోగిలు ఏర్పాటు చేయాలని, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉపాధి కోసం ఎక్కడికి ప్రయాణించిన ఉచిత రైలు ప్రయాణానికికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం నియోజకవర్గమండల కమిటీలను ఏర్పాటు చేశారు. స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులుగా కొమ్ము రఘురాం మాదిగను నియమిచ్చారు. మండల అధ్యక్షులుగా బూచుపాటి రామాంజనేయులు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కాళ్ల పుల్లయ్య,మండలప్రచార కార్యదర్శి చంద్ర ఓబులేసు గారి ఓబులేసు మాదిగ లను నియమిం చారు.ఈ కార్యక్రమంలోడప్పుచర్మ కళాకారుల రాష్ట్రఅధ్యక్షులు నాగభూషణం మాదిగ, జిల్లా నాయకులు కృష్ణమూర్తి మాదిగ,లక్ష్మయ్య మాదిగ, మహిళా అధ్యక్షురాలు చిన్నమ్మమాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు నాయకుడు భోజ్జా దశరథ రామీ రెడ్డి అక్రమ అరెస్ట్ అన్యాయం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** దశాబ్దాల తరబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పాలకులు ముఖ్యమంత్రులు రాయలసీమ వాసులైన రైతులకు సాగునీరు , ప్రజలకు త్రాగునీరుఅందించడంలో విపలమ వడంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి పేరుతో ఈ వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనలు తెలియజేసిన స్పందించకపోవడంతో 2016 మే 31వ తేదీన రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమలోని ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని కర్నూలు జిల్లాలోని సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మించాలని నిర్వహించిన కార్యక్రమానికి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయకుండా ఎనిమిది సంవత్సరాల తర్వాత మళ్లీ అక్రమ కేసు బనాయించి బొజ్జ దశరథ రామీ రెడ్డిని అరెస్టు చేయడం అన్యాయం అక్రమం అని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం దశరథ రామ్ రెడ్డి అరెస్టు తర్వాత నిన్న ఈరోజు రాయలసీమ వ్యాప్తంగా రైతు సంఘాలు ఇతర ప్రజా సంఘాలు తెలియజేసిన నిరసనల తర్వాత అయినా అక్రమ కేసు ఎత్తివేసి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేయకపోతే అధికార పాలకపక్షం రాబోయే ఎన్నికల్లో రైతుల నుంచితగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు, కాజీపేట మండల నాయకులు లక్ష్మయ్య, మైదుకూరు పట్టణ రైతు నాయకులు రామ్మోహన్, శ్రీనివాసులు, జెంప్స్, నాగరాజు , శామీర్తదితరులు పాల్గొన్నారు.

# అటహాసంగా 3000 పెన్షన్ పంపిణీ కార్యక్రమం

## మళ్లీ ఆశీర్వదించండి : ఎమ్మెల్యే మేడా

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సరంలో ఆనందంగా సుఖశాంతులతో ఉండాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకటమల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పెన్షన్ల దారులతో సమావేశం నిర్వహించారు ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన నవరత్నాలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎన్నికలలో 3000 రూపాయలు పింఛను ఇస్తామని చెప్పి అమలు చేయడం జరిగిందన్నారు ఎంతోమంది లబ్ధిదారులకు ఆసరాగా నిలవడం జరిగిందన్నారు అలాగే రాజంపేట నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని మళ్లీ ఆశీర్వదించాలని తప్పు ఒప్పులు ఏవైనా జరిగి ఉంటే క్షమించాలని ఆయన అన్నారు తప్పకుండా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేశానన్నారు మంచి ఎమ్మెల్యేను ఎన్నుకోవడం వలన రాజంపేట మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు రానున్న రోజులలో మరింతగా సేవ చేసేందుకు ఆశీర్వదిం చాలనిఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలాధ్యక్షులు జనార్దన్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటీ వేణుగోపాల్ రెడ్డి మండల కన్వీనర్లు సర్పంచ్లు ఎంపీటీసీలువైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** భారతీయ అంబేద్కర్ సేన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాయచోటి అంబేద్కర్ సెంటర్ నందు క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య మరియు భారతీయ అంబేద్కర్ సేన అన్నమయ్య జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్ మాట్లాడుతూ మాతా సావిత్రిబాయి పూలే 1831వ సంవత్సరంలో మహారాష్ట్రసతారాజిల్లాలోజన్మించడం జరిగిందని, మాత సావిత్రిబాయి పూలేతన తొమ్మిది సంవత్సరాల వయసులో ఆధునిక సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ను వివాహం చేసుకొని భారత దేశంలో మహర్షి కార్వే తొలి మహిళా విశ్వవిద్యాల యం స్థాపించక మునిపే 1848 వ సంవత్సరంలో తొలి మహిళా పాఠశాలలు నడిపిన మహా వ్యక్తి సావిత్రిబాయి పూలే అని భారత దేశ వెనకబడడానికి కారణం దేశ జనాభాలో 90 శాతం ఉన్న మహిళలకు, బహుజనలకు "ఆధునిక విద్య" లేకపోవడం అన్న సత్యాన్ని తొలిసారి గ్రహించిన మాతా సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ద్వారా విద్య నేర్చుకొని ఉపాధ్యాయులగాదళితులు, బీసీలు, రైతులు కార్మి కులు మహిళలు,బహుజనులకు మానవ హక్కులు సాధించడం జరిగిందని ఈ సందర్భంగా వీరు పేర్కొన్నారు. అంతేకాకుండా అట్టడుగు వర్గాల మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులునిరాకరించిన సమాజంలో విధి నిర్వహణకు ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంతో ఎదుర్కొని ఉచిత పాఠశాలలను నిర్మించి విద్యను అందించిందని, మహిళలకు శిరోమండనం చేసే అవమానపరిచే కార్యక్రమానికి వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం చేసిందని కావున ఇంత మంచి సామాజిక కార్యక్ర మాలు నడిపిన మాత సావిత్రిబాయి పూలేని ఎంతోమంది మహిళలు ఆదర్శంగా తీసుకున్నారు అని వారిలో ముఖ్యంగా పాశ్చాత్య వైద్యంలో మొట్ట మొదటి వైద్య పట్టా పొందిన ఆనంది భాయి జోషి, రమాబాయి రనాడే మానవ హక్కుల సాధించిన కార్యకర్తగా సామాజిక కార్యకర్తగా ఎన్నో సేవలు అందిం చిందని, తారా భాయి షిండే మహిళా హక్కుల కోసం మహిళా విద్య కోసం, స్త్రీ విముక్తి కోసంపోరాటంచేసిందనిమీరందరూ మాత సావిత్రి బాయి పూలే నుండి స్ఫూర్తి పొందారని కావున ఇప్పటి సమాజంలోని మహిళలు కూడా స్ఫూర్తి పొందిఈమెఅడుగుజాడల్లోనడచాలనిఈ సంద ర్భంగావీరుకోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామాంజులు, న్యాయవాది ఈశ్వర్, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు రామకృష్ణ, అక్బర్అలీ ఖాన్, రెడ్డి రాజు, దిలీప్ జోషి, పామయ్య, మాల మహానాడు ఈశ్వర్, రవిశంకర్, సూరి, చిన్న, రెడ్డి ప్రసాద్, మోహన పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శనీయం

## – బీసీహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ వెల్లడి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ చే ఘనంగా నిర్వహించారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,ఆమె సేవలను స్మరించుకొన్నారు.అలాగే కేక్ కట్ చేసి సభ్యులం దరికి పంచి పెట్టారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సమా జానికి ఆదర్శంగా నిలవడంతోపాటు భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలు గావన్నెతెచ్చారని కొనియాడారు. మొట్టమొదట దేశంలోని మహిళా ఉపాధ్యాయులకు దాదాపు 54 పాఠశాలలు తన జీవిత కాలంలో స్థాపించి, దేశంలోనేమహిళా లోకానికి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే మరణిస్తే,తన భర్త చితికి తానే దహన సంస్కారాలు చేశారని,ఇంతటి మహనియురాలి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు.స్త్రీలకు విద్యను నిషిద్ధం చేసిన ఆ రోజుల్లో భర్త సహకారంతో విద్య నేర్చిన సావిత్రీబాయి 1848లో భారతదేశంలో తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి,ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయినిగా ఆవిర్భవించారని వివరించారు.స్త్రీలకు చదువు చెప్పటానికి సాంప్రదా యవాదుల నుండి ఆమె అనేక అవమానాలను, వేధింపులను ఎదుర్కొన్నారని,1852 నాటికి 50కి పైగా పాఠశాలలు ఏర్పాటు చేసిన సావిత్రీ బాయి పూలేదంపతులు,బ్రిటిష్ పాలనలో హంటర్ కమిషన్ పై ఒత్తిడి తెచ్చి మాస్ ఎడ్యుకేషన్ సిస్టమ్ సాధించి, అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు వైవీ శేఖర్ నాయుడు, సి.రామలిం గయ్య,కొత్తూరి చిన్న రెడ్డెప్ప, గురుమూర్తి, అమా నుల్లా,కరమత్ బాషా,నారాయణ స్వామి,పోతబోలు వెంకటరమణ, రామకృష్ణ, రఫీ, బాల సుబ్రమణ్యం, వెంకటేష్,శ్రీనివాసులు,వెంకట రమణ, గంగుల పుత్తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎస్టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మదనపల్లి మండల సమావేశం బుధవారం పట్టణంలో జరిగి ంది. ఇందులోభాగంగా మండల ఎస్టియు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల మధుసూదన,రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు.నూతన కార్యవర్గ ఎన్నికలలో మండల అధ్యక్షులుగాచంద్రశేఖర్,గౌరవ అధ్యక్షులుగా చల పతి,ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌నాయక్,ఆర్థికకార్యదర్శిగాచంద్రశేఖరలను ఏకగ్రీవంగా ఎన్నుకో వడంజరిగిందనివారుతెలిపారు.నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంత రంపోరా టంచేస్తామనితెలిపారు.అదేవిధంగాయూనియన్ బలోపేతా నికి అలుపెరు గనికృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు నాయకులు గిరిధర్‌నాయక్,నరసింహులు, చలపతి,ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న 5 మంది అరెస్ట్

వీరబల్లి మేజర్‌న్యూస్ : వీరబల్లి మండలం, వంగిమళ్ళ గ్రామము, దుగ్గనపల్లి గ్రామానికి సమీపంలో జూదం ఆడుతున్నారని సమాచారం రాగా ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో వీరబల్లి ఏఎస్ఐవెంకటేశ్వర్లు తన సిబ్బందితో వెళ్లి 5 మందినీ అరెస్టు చేసి వారి వద్ద నుండి 7,500/- రూపాయల డబ్బును మరియు 52 పేక ముక్కలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# శెట్టిగుంట, బాలుపల్లి మధ్య చెట్టుకు కారు ఢీ

## వెంకన్న భక్తులకు గాయాలు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని శెట్టిగుంట బాలుపల్లి మధ్య ప్రధాన రహదారిలో అదుపు తప్పి పక్కనున్న చెట్టుకు కారు ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.వీరిలో ఐదు మంది భక్తులకు తీవ్ర గాయాలతో బయటపడ్డారు.ఇదంతా కారు డ్రైవర్ నిద్ర వ్యవస్థలో ఉన్నారని స్థానికులుఅంటున్నారు.వీరంతా హైదరాబాద్ వాసులు, తిరుమలకు పోయి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని, తిరిగి వస్తుండగా జరిగిందని స్థానికులు చెబుతున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం తిరుపతికి తరలించారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం మంగళంపల్లి గ్రామం లో మాచినేనీ దశరథ నాయుడు కుమార్తె మాచినేనీ కుమారి మృతిచెందగా బుధవారం ఉదయం తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులకుతనప్రగాఢసానుభూతినితెలియజేసారు.ఈ కార్యక్రమం లో తెలుగు దేశం యువ నాయకులు బొక్కసం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, కస్తూరిదినేష్‌నాయుడు, హరి శంకరయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



### చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినీయులకు, మహిళలకు ఆదర్శం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళలకు మొదటి పాఠశాల స్థాపించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుతోంది. మైదుకూరులోని వనిపెంట రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమి రెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినిలకు, మహిళలకు ఆదర్శం అని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అనగారిని జీవితాల్లో అక్షర దారి పొద్దు అయ్యి పొడిచేనమ్మ చదువుల జండగమారి మరవద్దురా సమాజమా మహనీయులను పూలే సావిత్రిబాయి త్యాగాలను ఈ దేశపు మొదటి పంతులు అమ్మగా చేరి మన జీవితాల్లో నింపింది వెలుగుల దారి అని భారతీయ సమాజంలో మహిళలు చదువు కోవడం, మహిళలు ఉద్యోగం చేయడం, ఆస్తిలో హక్కు కలిగి ఉండటం నిషేధం ఉన్న రోజుల్లో బాలికల చదువు కోసం అనేక అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొంటూనే బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేసి చదువులు నేర్పిన భారతీయ మొదటి చదువుల తల్లి మహిళా విద్యావేత్త సావిత్రి బాయి పూలే. అంతే కాదు వితంతువులను, మోసపోయిన మహిళలను చేరదీసి ఆశ్రయమిచ్చి ఆదుకునేందుకు తన చివరి శ్వాస విడిచే వరకు ప్రయత్నించారు. సావిత్రిబాయి పూలే ఆమె తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేను1840లోవివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసివిద్యావంతురాలైంది. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేసేవారు. అన్ని అవమానాలు సహించి స్త్రీలకు ఈ ప్రపంచంలో ఉన్న స్థానాన్ని కల్పించింది. ఆమెను స్మరించుకోవడం మనకు గర్వకారణం అని అన్ని రంగాలలోమహిళలకుసమాన హక్కులు కల్పించాలనిఅలాసమానహక్కులు కల్పించినప్పుడే మహిళా ఉత్సవానికి మహిళలకు గౌరవించిన వారం అవుతామని మహిళా ఉత్సవ వేడుక కాదు శ్రీ జాతి చైతన్య మనీ మహిళ పట్ల చిన్న చూపు చూడకుండా ఉంటేనే సంతోషమని వారు తెలపడం జరిగింది.

# ఎయిర్పోర్టులో అనిల్‌ను కలిసిన బీటెక్ రవి



**కడప మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా బ్రదర్ అనిల్ కుమార్ కు మాజీ ఎమ్మెల్సీ పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు బుధవారం కడప లోని ఎయిర్పోర్టులో బ్రదర్ అనిల్ ను కలిసిన సందర్భంగా కడప జిల్లా రాజకీయాలపై చర్చ జరిగినట్లు సమాచారం షర్మిల పిసిసి పగ్గాలు చేపడుతున్నారనిసంకేతాలురావడంతో వారి ఇరువురి మధ్య ఆసక్తికరంగా చర్చజరిగినట్లుతెలుస్తోంది అక్కడే మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కూడా ఉన్నారు..

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**యర్రగుంట్ల క్రైమ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వై.కోడూరు సమీపంలో భారతి సిమెంట్ ఫ్యాక్టరీ కి వేళ్ళు రైల్వే ట్రాక్ వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు కిందపడి చంద్ర ఓబుల రెడ్డి (50) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సీఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల మేరకు కమలాపురం మండలం నలింగాయ పల్లె గ్రామానికి చెందిన చంద్ర ఓబుల రెడ్డి భారతి సిమెంట్ ఫ్యాక్టరీలో12సంవత్సరాలుగాప్రైవేట్ రైల్వేలైన్ మాన్‌గా పనిచేస్తు న్నారు. అయితేవిధినిర్వహణలోఉండగాట్రాక్‌పైగలకంకరక్రిందకు జారిపడటంతో భారతి సిమెంట్ కర్మాగారం నుండి యర్రగుంట్ల వైపు వెళుతున్న గూడ్స్ రైలు క్రింద పడిమృతి చెందాడని ఆయన తెలిపారు మృతుడికి ఇద్దరు కుమారులు భార్య కలరు. మృతుడి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకుకేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీకృష్ణాలయంలో ప్రొద్దుటూరు వాస్తవ్యులైన రావులపల్లె వెంకట మురళీకృష్ణ (లావణ్య స్టీల్ హౌస్) వారి కుమారుని వివాహ వేడుకల్లో బుధవారం పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీ సోదరుడు ఆర్.ప్రసాద్, కల్లూరు ప్రసాద్ రెడ్డి, రాగం శ్రీధర్, ప్రశాంత్, వంశి పాల్గొన్నారు.

**నారుబోయిన వారి వివాహ వేడుకలో :** మండలంలోని చెన్నంరాజుపల్లె గ్రామంలోని వరుని స్వగృహం నందు బుధవారం జరిగిన నారుబోయిన ఆంజనేయులు యాదవ్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ వధూవరులను ఆశీర్వదించారు.



# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



**చెన్నూరుమేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి గ్రామంలోని హరిజనవాడలో ముత్తులపాటి వెంకటయ్య బుధవారం మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య గ్రామస్తులు సమక్షంలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో వెంకటయ్య అంత్యక్రియలు జరుపుటకు సంఘం తరపున రూ. 2, రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సేవ ఆధ్వర్యంలో దళితులు ఎవరైనా రామనపల్లి హరిజనవాడలో మరణిస్తే వారి కుటుంబానికి అండగా సంఘం తరపున తమవంతు సహాయంగా దహన సంస్కారాల నిమిత్తం 2 వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసంఘం సెక్రటరీ పి. పెంచలయ్య కోశాధికారి వై,బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

# ఆదరణ ఆధ్వర్యంలో మహిళకు రక్తదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సాయి శాంత ఆసుపత్రి నందు జిల్లాలోని పులివెందుల పట్టణానికి చెందిన మహబూబ్ బీ అనే గర్భిణి మహిళ కాన్పు కోసం అక్కడి డాక్టర్ శారదని సంప్రదించగా ఆమె రోగికి ఏబీ పాజిటివ్ రక్తం అవసరమని సూచించగా ఆమె భర్త నరేంద్ర పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్యనారా యణనుసంప్రదించగా ఆయన పబ్లిక్ టాక్ పేపర్ నందు పాత్రికేయుడుగా విధులు నిర్వహిస్తున్న కమాల్ భాషాద్వారాబుధవారం రక్తదానం చేయిం చారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికీ 10సార్లు రక్తదానం చేసిన కమల్ భాషకి ధన్యవాదములు తెలిపారు.

# ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు ఏమైనాయి సీఎం గారు...

### డిమాండ్లు పరిష్కరించేంత వరకు మా ఉద్యమం ఆగదు - 23వ రోజు కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్లకు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వదిక సమ్మెలో భాగంగా అన్నమయ్య జిల్లా లోని నలుమూలల నుంచి వచ్చిన అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు భారీ సంఖ్యలో పాల్గొని రాయచోటి లోని కలెక్టరేట్ ఎదురుగా బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరిలు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు మద్దతు ఇచ్చి అధికారంలో రాగానే దాడులు చేయడం జగన్మోహన్ రెడ్డికి తగదని,సమాన పనికి సమాన వేతనం అడిగితే దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న కార్మిక వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కడుపు కొట్టినటువంటి ప్రయత్నం చేస్తానని అలాంటి ప్రయత్నం అనుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉవ్వెత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడదామని హెచ్చరించారు. రాష్ట్ర దేశ చరిత్రలోనే అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలపుట్టించినతొలిప్రభుత్వంవైసీపీదేఅని అంగన్వాడీల మనోభావాలను ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 23 రోజులుగా పలు వినూత్న రైతులలో ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రికి తమ గోడు పట్టదాఅంటూసిఎండోన్..సీఎం డౌన్ అంటూ కలెక్టరేట్ మారు మోగేలా జిల్లా నలుమూలల నుంచి వచ్చినఅంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ఒక్కసారిగా ధర్నాలో పలు శబ్దాలతో వినిపించారు. తమ డిమాండ్లు నెరవేరేందుకు తాము చేస్తున్న ప్రయత్నం సమ్మె విరమించేదే లేదని వారు గట్టి నినాదాలతో కలెక్టరేట్ఎదుటబైఠాయిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తులసి ఇందిరా నందిని నాగరత్నసావిత్రి భవననిర్మాణ కార్మికులు బి వెంకటేశులుఆంజ నేయులుసునీత పాల్గొన్నారు.



# పాత్రికేయులతో పాత జ్ఞాపకాలు

### కడప వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో విధులు నిర్వహించి నటువంటి సమయములోని పాత జ్ఞాపకాలను పాత్రికేయ మిత్రులతో కడప సిఐ భాస్కర్ రెడ్డి పంచుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే బుధవారం స్థానిక వన్ టౌన్ పరిధిలోని కలెక్టర్ బంగ్లా కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్నటువంటి సిఐ భాస్కర్ రెడ్డి కి పులివెందుల పాత్రికేయ మిత్రులు కలవగా అభిమానంతో వారిని పేరుపేరునా పలకరిస్తూ మిక్కిలి సంతోషంతో పులివెందులలో పని చేసినటువంటి జ్ఞాపకాలను అనుభవాలను వారితో పంచుకొని ఒక్కింత ఉద్వేగానికి లోను కావడం జరిగింది. వాటిలో భాగంగా మధ్యాహ్న సమయంలో పాత్రికేయులను తన ఇంటికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అల్పాహారానికి ఏర్పాటుచేసి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పులివెందుల సూర్య దినపత్రిక ఇంచార్జ్ మురళి ,రిపోర్టర్ జాకీర్ హుస్సేన్, ఆంధ్రప్రభ రిపోర్టర్ చిక్కని హరి, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం



### కామేడీ హీరో ఆలీ డైలాగులు అదుర్స్,వైసీపీ నాయకులు,

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో బుధవారం ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతంగా నిర్వహించారు. ఈ యాత్ర స్థానిక పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ మండపం నుండి ప్రధాన రహదారిలో టోల్గేట్ వద్ద వైఎస్ఆర్ విగ్రహం వరకు భజనల మేళాలతో ,డప్పుల వాయిద్యాలుతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ముఖ్య అతిథులుగా, కామేడీ సినీ హీరో, చేర్మెన్, మహమ్మద్ అలీ , పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్,కడప మేయర్ సురేష్ బాబు, విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన, అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్ ఆర్ ఫించన్, ముఖ్యంగా ఇంగ్లీష్ మీడియం, నాడు నేడు, జగనన్న గోరుముద్ద, సున్నా వడ్డీ, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి నిర్వహించలేదని, ఇన్ని పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గత 14 సంవత్సరాల చంద్రబాబు ప్రభుత్వ వైపల్యమే, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించిందని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ చేర్మెన్ కొండూరుఅజయ్ రెడ్డి,వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఓబులవారిపల్లె మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి,మండల నాగేంద్ర, సిహెచ్ రమేష్, సుధాకర్ రాజు జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఎం పి టీ సి బండారు మల్లికార్జున, సర్పంచ్ అనాల కవితా చెంగల్ రెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య, అన్వర్ బాషా, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, ఐదు మండలాలైన పుల్లంపేట,పెనగ లూరు, చిట్వేల్ , ఓబులవారిపల్లె, కోడూరు సంబంధించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# బీవైఎస్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులకు సన్మానం

### – అధ్యక్షులు పునీత్ వెల్లడి



**మదనపల్లె,మేజర్న్యూస్ :** బహుజన యువసేన బీవైఎస్ (మదనపల్లి) ఆధ్వర్యంలో స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు మాత సావిత్రి బాయి పూలే 193 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బహుజన్ యువసేన నాయకులు మహిళ ఉపాధ్యా యులకు,మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి వారికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీవైఎస్ అధ్యక్షులు పునీత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలని,స్త్రీలకు విముక్తి,స్త్రీల అభివృద్ధి నూతన విద్యతోనే సాధ్యమ వుతుందని నమ్మి తన పడకగదినే తరగతిగదిగా మార్చుకొని తన భర్త అయినా జ్యోతిరావు పూలే దగ్గర విద్యను నేర్చుకొని ఈ దేశంలో మొట్ట మొదటి సారిగా పూణేలో 1848వ సంవత్సరంలో మొట్టమొదట బాలి కల పాఠశాలను ఏర్పాటు చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా తన కుటుం బాన్ని సైతం త్యాగం చేస్తూ,తనను నమ్మి తన కళాశాల నందు చేర్పించిన పిల్లల్ని తన సొంత పిల్లగా అనుకుంటూ వారితోనే ఉంటూ నిత్యం వారితోనే ప్రయాణిస్తూ కంటికి రెప్పగా కాపాడుతూ నిత్యం పిల్లలకు మంచి విద్య బోధన అందిస్తున్న జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవిని సన్మానించు కోవడం ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన రమాదేవి చొరవతోనే మదనపల్లి చుట్టుప్రక్కల ప్రజల జ్ఞానాంబికడిగ్రీకళాశాలలో విద్యార్థులు చేర్పిస్తున్నా రనడంలో అతిశయోక్తి లేదు అన్నారు. యువత ము ఖ్యంగా ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేని ఆదర్శం గా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని పునీత్ ఆకాంక్షిం చారు. అనంతరం పునీత్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు మెమెంటోలు ఇచ్చి ఘనంగా సన్మానించడంజరిగింది. ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు సతీష్,హరీష్, మహేష్, ఆది, రాయల్, నవీన్,నితీష్,జగ్గా,పూర్ణ,బాలు పాల్గొన్నారు.

# రైతు సంఘం 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

### –సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు



**బి. కొత్తకోట, మేజర్న్యూస్ :** మన దేశానికి వెన్నెముక అందరికీ అన్నదాత ప్రాణకోటికి తిండి గింజలను పండించే రైతుల ప్రయోజనాలను కాపాడడం లో ఎల్లప్పుడూ అండగా ఉండే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) 18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి మహాసభలకు సంబంధించిన ప్రచార గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యోద్యమ నేపథ్యంలో 1936 ఏప్రిల్ 11న స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షులుగా, డాక్టర్ ఎన్.జీ.రంగ ప్రధాన కార్యదర్శిగా అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఏర్పడిందని,తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవానికి భూమి అన్న నినాదంతో పది లక్షల ఎకరాల భూమిని పేద రైతులకు పంపిణీ చేసి రైతుల పక్షాన నిలిచిందన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతాంగాన్ని సంఘటిత పరచాల్సిన తక్షణ అవసరం ఉన్నదని,ఈ నేపథ్యంలో జనవరి 8,9,10 తేదీలలో రాజమండ్రిలో మహాసభలు జరుగుచున్నాయని, రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణను రూపొందిం చడం జరుగుతుందని,ఈ మహాసభలకు రైతాంగం ఎక్కువగా పాల్గొని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, మండల నాయకులు జి.రఘునాథ్, డి.చిన్న రెడ్డప్ప, ఎం.అష్రఫ్అలీ, ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.ఖాదర్ బాషా, కే.ఆంజనేయులు, చెన్నకేశవులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు టీవీఎస్ మోపెడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చెన్నూరు మేజర్ న్యూస్ :** చెన్నూరు బెస్త కాలనీకి చెందిన ఐదు మంది మత్స్యకారులకు బుధవారం టీవీఎస్ మోపెడ్లు కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 75 వేల రూపాయల టీవీఎస్ మోపిడ్ వాహ నాన్ని 40 శాతం సబ్సిడీతో మత్స్యకా రులకు ఇవ్వడమే కాకుండా వారికి ఐస్ బాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుంద న్నారు. మత్స్యకా రులు ఈ వాహనాల మీద గ్రామాలకు వెళ్లి చేపల వ్యాపారం చేసు కోవడానికి వీలుగా ఉంటుందని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో వీటిని అందించడం జరుగుతుంద న్నారు. అంతే కాకుండా ప్రధానమంత్రి మత్స్య సం పద యోజన పథకం కింద ఎస్సీ ఎస్టీ మహిళలకు 60 శాతం సబ్సిడీతో ఇతరులకు 40 శాతం సబ్సిడీతో 10 లక్షల నుండి 20 లక్షల వరకు (ఫిష్ కియోస్క్) అలాగే 50 లక్షల రూపాయలతో (ఫిష్ వేల్యూ ఆడేడ్)విలువ గల మత్స్యరంగానికి సంబంధించిన పథకాలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారు మత్స్యశాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి. ఎన్ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, మడక వెంకటసుబ్బయ్య, రామాంజ నేయులు, డాక్టర్పిచ్చయ్య,జిల్లామత్స్యకార సంఘం అధ్యక్షులు వెంకటరమణ, మత్స్య అభివృద్ధి అధికారికిరణ్ కుమార్,గ్రామ మత్స్య సహాయకు రాలు మస్తా నమ్మ,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దు టూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ బుధవారం ఆయన కార్యాలయంలో సావి త్రిబాయి పూలే జయంతి వేడు కలను ఘనంగా నిర్వ హించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యా యుని రచయిత్ర జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించడం తనకు ఎంతగానో సంతోషాన్నిచ్చిందన్నారు భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయుని రచయిత్రి ఆమె నిన్ను వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావుపూలే భార్య కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని ఆయన కొనియాడారు ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలనిఅన్నారుఆమెఆశయాలుచాలాగొప్పగా ఉంటాయని వివరించారు

# బిజెపి పార్టీ నుండి వైసీపీలోకి 300 కుటుంబాల చేరిక



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డుకు చెందిన గడ్డం నరసింహులు గతంలో బిజెపి పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేశారు కొంతకాలంగా బీజేపీని కొంటున్నారు అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ, పథకాలు చూసి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కులమతాలకు పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అది చూసిన గడ్డం నరసింహులు తన అనుచరులతో 300 కుటుంబాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో బుధవారం ఎర్రన్నకోటలోని బిజెపి కార్యకర్తలు ఆయన అనుచరులతో పార్టీలో చేరారు అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా గడ్డం నరసింహులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరులో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ 41 వార్డులలో ఎక్కడ ఏ విధమైనటు వంటి సమస్యలు లేకుండా రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువలు త్రాగునీరు ప్రొద్దుటూరు పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దుతున్నారని కార్య కర్తలకు అండగా నిలిచి ఏ కష్టం వచ్చినా కుటుం బంలో పెద్ద అన్నల నేనున్నానంటూ ముందు ఉన్నాడని ఎవరికి కష్టం వచ్చినా తనకే కష్టం వచ్చిందని భావించి కార్యకర్తలను తన సొంత తమ్ముడు లాగా చూసుకుంటున్నారని ఆయన చేస్తున్న మంచి పనులు ఆశయాలు తనకు ఎంతగానో నచ్చాయని అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించు కోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపిరాష్ట్రఅదనపుకార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్లనాగశేషారెడ్డి,ఆరో వార్డు కౌన్సిలర్ జయంతి, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, 6 వార్డు ఇంచార్జ్ సురేష్యాదవ్,ఆరోవార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రైవేట్ కళాశాలల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వం

## పలుమార్లు విన్నవించిన పట్టించుకోని వైనం – కళాశాలల యాజమాన్య సమావేశంలో రాష్ట్ర ప్రెసిడెంట్ గుండా రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రైవేట్ ఇంటర్ డిగ్రీ కళాశాల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని సమస్యలు పరిష్కమంచమని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే సాకులు చెబుతూ కాలయాపన చేస్తుందని కళాశాలల యూనియన్ రాష్ట్ర ప్రెసిడెంట్ గుండారెడ్డి అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్నంలోని అర్చన విద్యాసంస్థల లో ఏర్పాటుచేసిన ఇంటర్ డిగ్రీ కళాశాల యాజ మాన్యాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన ట్యూషన్ ఫీజులు కూడా సక్రమంగా వేయడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏవో ఒక సాకులు చెబుతూ కాలయాత్ర చేయడం తప్ప తమ సమస్యలు పరిష్కరించడం లేదని ఈ సందర్భంగా ఆయన సమావేశంలో వెల్లడించారు అంతేకా కుండా ప్రభుత్వం పైన ఎలాంటి భారం వేయ కుండా తక్కువ ఫీజులతోనే తాము కళాశాలలను నిర్వహిస్తున్నామని అయినప్పటికీ నాలుగు ఏళ్లుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అసలు పట్టించుకోవడంలేదని కళాశాలల యాజ మాన్యం సమావేశంలో ఆయన వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన ట్యూషన్ ఫీజులను కళాశాల అకౌంట్ కు వెయ్యకుండా తమ తల్లుల అకౌంట్లకు వేయడంతో కళాశాలలో సక్రమంగా నిర్వహించలేక పోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1180 వరకు డిగ్రీ కళాశాలలో ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం అప్లిఏ షన్ అని ఇలా రకరకాలు పెట్టడంతో తాము కూడా విద్యార్థులకు సక్రమమైన విద్యను కూడా అందించలేకపోతున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అర్చన విద్యాసంస్థల అధినేత మదన్ రెడ్డి ప్రైవేట్ కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం

## – ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ఎం.ప్రభాకర్ రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మహాత్మా సావిత్రి బాయి పూలేని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని మదనపల్లె ఎంఈఓ ఎం.ప్రభాకర్ రెడ్డి సూచించారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ (యుపిఎస్ఎఫ్) అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం పట్టణంలోని న్యూ క్రిసెంట్ హైస్కూల్ నందు ఘనంగా జరిగింది.యుపిఎస్ఎఫ్ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 130 మంది ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఈ పుర స్కారాలకిఎంపిక చేయడం జరిగింది. అందులో అన్నమయ్య జిల్లా నుండి ఎంపికైన7 గురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుకు పురస్కారా లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హాజరైన మదనపల్లె మండల విద్యా శాఖాధికారి ప్రభాకర్ రెడ్డి,యుపిఎస్ఎఫ్ వ్యవ స్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కంటి మహంతి, రాయలసీమ కార్యదర్శి మనోహర్,జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ బాషా,రాష్ట్ర ఉప కార్యదర్శి అంజాద్ అలీబైగ్,జిల్లా ఉప కార్యదర్శి సాబ్ జాన్ తదితరుల చేతుల మీదుగా ఈ పురస్కారాలను ప్రదానం చేశారు.షేక్ ఆఫ్రిన్ సుల్తానా,షమీ సోయబ్,రోజా రాణి,నాగరాజు, విజయలక్ష్మి, సుజాత,స్వర్ణలత, పి.అనురాధలు పురస్కారాలు అందుకున్నట్లు అం జాద్ అలీ భైగ్ తెలియజేశారు. ముందుగా మహా త్మా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిని గుర్తించి వారికి ఇటువంటి పురస్కారాలు ఇవ్వడం శుభ పరిణామం,ఎటువంటి లాభాపేక్ష లేకుండాతక్కువజీతాలకు మంచి విద్యనుఅంది స్తున్నప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యా యులసేవలను కొనియాడారు. భవిష్యత్తులో ప్రైవే టుఉపాధ్యా యులనుప్రోత్సహించడంలో యుపిఎస్ ఎఫ్ ముం దుండాలని ఆకాంక్షించారు. అనంతరం రాయల సీమ కార్యదర్శి ఎస్.మనోహర్ మరియు జిల్లా అధ్యక్షులు ఎస్.ఇస్మాయిల్ బాషా మాట్లా డుతూ మహాత్మా సావిత్రీ బాయి పూలే గొప్ప తనం,ఆమె చేసినకృషివల్లనేఈరోజు ఆడపిల్లలు విద్యను అభ్య సించడంగానీ,స్త్రీలుసమాజంలో సమా నస్థాయిలో అభివృద్ధిచెందడానికి సాధ్యమైందని కొనియాడారు

# మానవుని అభివృద్ధికి పకృతి వ్యవసాయమే సరైన ఆయుధం పకృతి వ్యవసాయం : సార్వత్రిక సూత్రాలు

కాశి నాయన మేజర్ న్యూస్ : కాశినాయన మండలం నరసాపురం రైతు భరోసా కేంద్రంలో పకృతి వ్యవసాయ సిబ్బంది సమావేశం ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన బసిరెడ్డి రెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారానే మానవుని యొక్క అభివృద్ధి, జీవన ప్రమాణ స్థాయి, మానవుని యొక్క ఉన్నతికి సాధ్యపడుతుందని హాజరైనటువంటి సిఆర్పి లకు వివరిస్తూ పకృతి వ్యవసాయం లోని సార్వత్రిక సూత్రాలను తెలియజేసి పకృతి వ్యవసాయ విధానాలు అయిన కూరగాయలు పండించడం సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలను తినడం వలన మానవుడు సంపూర్ణంగా ఆరోగ్యంతో ఉంటారని వాటి వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు వర్షాధార, బీడు భూములలో నాణ్యమైనటువంటి పంటలను పండించే విధానము, ఏ గ్రేడ్ రైతుల పొలాలలో ప్రధాన పంటతో పాటు మిశ్రమ పంటలను వేయడం ద్వారా రైతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి లా గురించి, పకృతివ్యవసాయంద్వారా జల వనరులను,భూగర్భజల వనరులను కాపాడటం పకృతివ్యవసాయంద్వారాపండించే దేశీ విత్తనాలను, వస్తువులను స్థానికంగానే అమ్మకాలు జరగాలి అంటూ పకృతి వ్యవసాయ సిబ్బంది లకు సిఆర్పి లకు అందరికీ తగిన సలహాలను కామా సూచనలను ఇవ్వడం జరిగింది



# బైకును ఢీకొట్టిన ట్రాక్టర్

నిమ్మనపల్లి మేజర్ న్యూస్ : ట్రాక్టర్ ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నిమ్మనపల్లె ఎస్సై రామకృష్ణ వివరాల మేరకు.. నిమ్మనపల్లెకు చెందిన ఉదయ్ కుమార్(28) మంగళవారం రాత్రి ఊరికి సమీపంలోని బోరువద్దకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి రాత్రి 11 గంటలకు బైకుపై ఇంటికి బయల్దేరాడు. మార్గమధ్యలో కందూరు రోడ్డు మసీదు వద్ద కేజీవీల్స్తో వస్తున్న ట్రాక్టర్ ఉదయకుమార్నుఢీకొనగాగాయపడ్డాడు. మదనపల్లె జిల్లా అస్పత్రిలో చేర్చారు.

# బద్వేల్ నియోజకవర్గ పరిణామాలను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తాము

**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తామని గత ఎన్నికలలో పోటీ చేసిన టిడిపి డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్‌పేర్కొన్నారు.బుధవారంకలసపాడు మండలంలో 13 గ్రామపంచాయతీలలో టీంగా పర్యటించారు. ఈసందర్భంగా టిడిపి కుటుంబాల చర్చించి రాష్ట్ర అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. పిడుగుపల్లి గ్రామంలో టిడిపి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి అనారోగ్యంతో ఉండడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బద్వేల్ మాజీ జెడ్పిటిసి బీరం శిరీష కర్నాటి వెంకటరెడ్డి ,చెరుకూరి రవి, బాలిరెడ్డి, ప్రహల్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ శిలాఫలకం ధ్వంసమైన వేల



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని కేఎస్ అగ్రహారం పంచాయతీలో ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలను నిర్మించిన విషయం పాఠకులకు విధితమే ఎస్ డబ్ల్యూ పిసిల పనితీరు పూర్తిగా నిలిచిపోయిన నట్లు సమాచారం కేఎస్ అగ్రహారం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం అయితే మందు బాబులకు నిలయంగా ఉందని అలాగే అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తున్నది ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాన్ని నిర్మించడానికి అవసరమైన వ్యయాన్ని సూచిక బోర్డులో ఉపాధ్యాయుని అధికారులు తెలియజేయడం జరిగింది ప్రస్తుతం శిలాఫలకం రెండుభాగాలుగావిడిపోయిప్రస్ఫుటంగాకనబడుతున్నది సంబంధిత అధికారులుఎవరూకూడా వీటిపై దృష్టి పెట్టకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది

# ఎస్‌టియు మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్రోపాధ్యాయ సంఘం చిట్వేలి మండల నూతన కార్యవర్గమును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలు నందు నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎస్‌టియు మండల అధ్యక్షులుగా ఆర్ చెన్నకేశవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా పసుపుల రాజశేఖర్, ఆర్థిక కార్యదర్శిగా సి సుబ్రహ్మణ్యములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఎస్టియు గౌరవ అధ్యక్షులుగా కె. వెంకటేశ్వర్లు ను నియమించబడ్డారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఎస్టియు ఆర్థిక కార్యదర్శి పోకూరు బాలసుబ్రమణ్యం ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ కందల హరినాథ్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో ఎస్ టి యు నాయకులు నారాయణరెడ్డి, దుర్గరాజు, యుగంధర్, కుమార్, దొండ్లవాడ శ్రీనివాసులు, మహిళా నాయకులు గాయత్రి, సుధా, చంద్ర కళావతి మరియు చిట్వేలి మండల ఎస్ టి యు కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిణి పూలే



**సిద్దవటం మేజర్ న్యూస్** : స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిణి జ్యోతి సావిత్రి భాయ్ పూలే అని సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు కొనియాడారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం భారత దేశపు తొలి ఉపాధ్యాయుని, చదువుల తల్లి, సంఘ సంస్కర్త క్రాంతి జ్యోతి సావిత్రిభాయ్‌పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయ్ పూలే భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిననాయకి,గొప్పరచయిత్రి,సామాజికవిప్లవమూర్తి అని కొనియాడారు. అలాంటిగొప్ప మహిళా మూర్తిని ఆదర్శంగా తీసుకొని బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కోరారు. పాఠశాల ఉపాద్యాయులు డాక్టర్ హరి కొండయ్య, రామలింగ రాజు, చిలకల వెంకట సుబ్బయ్య, భవాని సావిత్రి భాయి పూలే గొప్పతనాన్నిగురించిప్రసంగించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేశారు.

# మహిళా హక్కుల కోసం పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే



– బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతదేశ తొలి మహిళా అధ్యాపకురాలు,చదువుల తల్లి మాతా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని రాజ్ భవన్ ఫంక్షన్ హాల్ బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా సదస్సు ఏర్పాటు చేసి సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన బిఎస్పీ నాయకురాలు సంధ్యారాణి,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ మరియు మదనపల్లి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేని పెళ్లి చేసుకున్న తర్వాత తన పడకగదినే తరగతిగదిగా మార్చుకుని ఆమెకు చదువు నేర్పించి భారత దేశంలో మొట్టమొదట ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది అనంతరం మహిళలకు ప్రత్యేకంగా ఒక పాఠశాల ఏర్పాటు చేసి చదువు నేర్పించడం జరిగిందన్నారు. ఆనాటి కాలంలో సతీసహగమనం నుండి చాలామంది బ్రాహ్మణ ఇతర అన్నికులాల స్త్రీలను బయటకు తీసుకువచ్చి వారికి ప్రసూతిగృహాలు,ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారికి పురుడు పోసి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఎన్నో దుస్సాంప్రదాయాలకు చరమగీతం పాడి వారికి చదువు నేర్పించిన ఘనత ఈ పూలే దంపతులదని వారిని కొనసాగిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు కావాలని రూపొందించిన హిందూ కోడ్ బిల్లుని వ్యతిరేకించినందుకుగాను తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడని,ఆ విధంగానే తన బాటలోనే మాన్యశ్రీ కాన్షీరామ్,బెహెన్ కుమారి మాయావతి సివిల్స్ పరీక్షలకు తయారవుతున్న ఆమెను తీసుకుని వచ్చి ఒక బహుజన నాయకురాలుగా తయారుచేసి ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరామ్ దేనన్నారు. మహిళలు సావిత్రిబాయి పూలే మరియు బెహెన్ కుమారి మాయావతి బాటలోనే ఒక దృఢమైన సంకల్పంతో ముందుకెళ్లాలని, సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతి,రూప, కవిత, సునిత ̆మంజులమ్మ, వసంతమ్మ,బిఎస్పీ మదనపల్లి నాయకులు రమణ, బాలాజీ, శీను, అరుణ్,శివ,రఘు, ప్రశాంత్,లక్ష్మీపతి,మహేష్,రెడ్డప్ప,గంగాధర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధికి అభినందన...

– సాయినాథ్ శర్మకు పూలమాలలతో సత్కారం

– పోలు ఓబుల్ రెడ్డి, కూన ఈశ్వర్ రెడ్డి..



**కమలాపురం మేజర్‌న్యూస్** : సమాజ సేవ పేదల పెన్నిధి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాధ శర్మకు బుధవారం పలువురు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఆయన స్వగృహంలో పెద్ద ఎత్తున కమలాపురం నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, శ్రీరామ స్వరాజ్య బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిలు సాయినాథ్ శర్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు, పూల మాలతో సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పలు రకాల సేవలు అందిస్తున్నందుకు సాయినాథ్ శర్మకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని తెలిపారు..

# జిసిటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ..

**కడప మేజర్‌న్యూస్** : స్థానిక కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం జి సి టి ఏ కాలమాని క్యాలెండర్ ను డాక్టర్ వి సలీం భాష ఆవిష్కరించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు ఉత్తమ భవిష్యత్తు కోసం నిరంతరం అధ్యాపకులు కృషి చేస్తున్నారన్నారు. జిసిటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి విజయలక్ష్మి దేవి డాక్టర్ గంగిరెడ్డి డాక్టర్ స్వరూప డాక్టర్ కృష్ణవేణి నాగరత్నమ్మ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు..





కాశినాయన మేజర్ న్యూస్ : యువనేత రితేష్ రెడ్డి జన్మదిన వేడుక పురస్కరించుకొని ఈరోజు కాశినాయన మండలంలో ఉన్న “బాలమ్మ సత్రంలో” సుమారు 100 మంది వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ,కాశీనాయన మండలంలో జరుగుతున్న రితేష్ అన్న జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొనిరెడ్డి విజయమ్మ మేడం వచ్చి ఆశ్రమంలో కేక్ కట్ చేయడం జరిగింది, ఈ జన్మదిన వేడుకలలో కాశి నాయన మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కడప జిల్లా ఉపాధ్యక్షులు గురువి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు హెూండా రవి, తెలుగు యువత నాయకులు పంగ రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పోల్ రెడ్డి,రోహిత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, అడవి రాముడు, వెంకటసుబ్బయ్య, యేసయ్య, నారాయణ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.